మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | ఎడిటర్ : నంద కిషోర్ | సంపుటి : 08 | సంచిక : 99 | ఆదివారం | 21 - 09 - 2025 | పేజీలు: 8 | వెల: 4

## అనధికార నిర్మాణాలను గుర్తించండి



3లో..

## పవన్ కళ్యాణ్‌కు బిర్రు ప్రతాప్ రెడ్డి వినతి



మనగళం, కర్నూలు సిటీ : ఉపముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ను శుక్రవారం అసెంబ్లీ ఆవరణలో ఆంధ్ర ప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బిర్రు ప్రతాప్ రెడ్డి కలిశారు. కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం పరిధిలోని కాశిరెడ్డి నాయన సమాధి మందిరం విశేష ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన ప్రదేశమని, భక్తులు, యాత్రికులు పెద్ద సంఖ్యలో రానుండడంతో వసతులు ఏర్పాటుచేయడం అత్యవసరమని డిప్యూటీ సీఎంకు తెలిపారు. అటవీశాఖ అనుమతులు అవసరమని, కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసి అవసరమైన ఫారెస్ట్ క్లియరెన్స్ ఇప్పించాలని కోరుతూ డిప్యూటీ సీఎంకు బిర్ర ప్రతాప్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. స్పందించిన డిప్యూటీ సీఎం సమస్యపై సమీక్షించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు బిర్రు ప్రతాప్ రెడ్డి తెలియజేశారు.

## సీఎం చంద్రబాబును కలిసిన బీటీ నాయుడు

మనగళం, కర్నూలు సిటీ : ప్రివిలేజ్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎమ్మెల్సీ బీ.టి.నాయుడు సీఎం చంద్రబాబు నాయుడిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఉండవల్లి నివాసంలో సీఎంను కలిసి తనకు ప్రివిలేజ్ కమిటీ చైర్మన్‌గా అవకాశం కల్పించినందుకు బీటీ నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. శాసనమండలి సభ్యుల గౌరవాన్ని కాపాడడం తన బాధ్యతని, ఇందుకోసం సమర్థవంతమైన విధానాలను అనుసరిస్తూ ముందుకు సాగుతానని బీ.టి.నాయుడు స్పష్టం చేశారు.

## ఈసీ సంచలన నిర్ణయం..




మన గళం డెస్క్ : భారత ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం తీసకుంది. ఎన్నికల్లో పోటీ చేయకుండా, యాక్టి వ్‌గా లేని రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్‌ను రద్దు

2 లో..



## హెచ్1బీ వీసా ఫీజు పెంపు

### ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు

మన గళం, న్యూఢిల్లీ : భారతదేశానికి అసలైన శత్రువు ఇతర దేశాలపై ఆధారపడటమేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దేశ బలోపేతానికి, ప్రపంచ గౌరవానికి స్వావలంబన ఒక్కటే మార్గమని ఆయన స్పష్టం చేశారు. హెచ్1బీ వీసా ఫీజు పెంపు వేళ, గుజరాత్‌లోని భావ్‌నగర్‌లో శనివారం జరిగిన ఓ బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. "ప్రపంచంలో మనకు పెద్ద శత్రువులెవరూ లేరు. ఇతర దేశాలపై ఆధారపడటమే మన ఏకైక నిజమైన శత్రువు. ఈ పరాధీనత అనే శత్రువును మనమందరం కలిసి ఓడించాలి" అని మోదీ పిలుపునిచ్చారు. ఇతరులపై ఆధారపడితే మన

2 లో..

## ఉల్లి రైతులను ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు అన్నివిధాలా కృషి

### - రాష్ట్ర మంత్రి టి.జి భరత్



మనగళం, కర్నూలు సిటీ : కష్టాల్లో ఉన్న ఉల్లి రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటోందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. ఉల్లి పండించిన ప్రతి రైతుకు హెక్టారుకు రూ.50వేలు ఆర్థిక సహాయం అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకోవడం పట్ల టి.జి భరత్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. తమ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. హెక్టారుకు రూ.50వేలు ఆర్థిక సహాయం చేయాలన్న నిర్ణయంతో ప్రభుత్వంపై వంద కోట్ల

2 లో..

## ఉల్లి రైతులకు నగదు సాయం అభినందనీయం

### - కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు



మనగళం, కర్నూలు సిటీ : ఉల్లి పండించిన ప్రతి రైతుకు హెక్టారుకు రూ.50 వేల చొప్పున నగదు సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం పై కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఉల్లికి ధరలు లేక నష్టపోతున్న రైతులకు నగదు సహాయం భారీగా ఊరటనిస్తుందన్నారు. ఉల్లి రైతులకు అండగా ఉండేందుకు కిలో రూ.12కి ప్రభుత్వమే కొను గోలు చేస్తుండటంతో పాటు, రూ.100 కోట్లకు పైగా ప్రభుత్వం పై భారం పడుతున్నప్పటికి ఉల్లి పండించి నష్టపోయిన రైతులకు హెక్టారుకు రూ.50 వేల చొప్పున సహాయం

2 లో..

## మనకు ఒక బలహీన ప్రధాని ఉన్నారు

### మోదీ-ట్రంప్ స్నేహం వట్టిదేనని ఆరోపించిన కాంగ్రెస్ నేతలు



మన గళం, న్యూఢిల్లీ : అమెరికా తీసుకున్న హెచ్-1బీ వీసా ఫీజు పెంపు నిర్ణయం ఇప్పుడు భారత్‌లో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ పరిణామంపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నేను మళ్లీ చెబుతున్నా... భారత్‌కు ఒక బలహీన ప్రధాని ఉన్నారంటూ ఆయన ఘాటుగా విమర్శించారు. శనివారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. హెచ్-1బీ వీసా ఫీజును 1,00,000 డాలర్లకు పెంచడం వల్ల అత్యధికంగా నష్టపోయేది భారతీయులేనని పేర్కొంటున్న ఒక వార్తా

2 లో..

## మాచర్లలో అరాచకాలను సహించం

- పల్నాడు జీవనాడి వరికెపుడిశెల ప్రాజెక్టు పూర్తికి చంద్రబాబు హామీ
- మాచర్ల మున్సిపాలిటీకి రూ. 50 కోట్ల అదనపు నిధులు
- మాచర్లలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు నిర్ణయం
- 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామన్న సీఎం



మన గళం, అమరావతి : మాచర్లకు అసలైన స్వాతంత్ర్యం వచ్చింది ఇక్కడి ప్రజల ముఖాల్లో కనిపిస్తున్న సంతోషం శాశ్వతంగా ఉండాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. శనివారం పల్నాడు జిల్లా మాచర్లలో నిర్వహించిన 'ప్రజావేదిక' సభలో ఆయన ప్రసంగిస్తూ, ఈ ప్రాంతంలో గతంలో జరిగిన అరాచకాలపై తీవ్రంగా స్పందించారు. రౌడీయిజం, విధ్వంసాలకు పాల్పడితే ఇకపై చూస్తూ ఊరుకోబోమని, అలాంటి వారి ప్రవర్తన మార్చుకోకపోతే ప్రజలు క్షమించరని ఆయన గట్టిగా హెచ్చరించారు. తనను గతంలో మాచర్లకు రానీయకుండా ఇంటికి తాళ్లు కట్టిన వారే, తమ మెడలకు ఉరితాళ్లు వేసుకున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. పరిసరాల్లోని చెత్తతో పాటు రాష్ట్రంలోని రాజకీయ చెత్తను కూడా పూర్తిగా తొలగిస్తానని చంద్రబాబు స్పష్టం చేశారు.

**- పలనాడు అభివృద్ధి నా బాధ్యత**

పల్నాడు జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. "పల్నాడులో తలసరి ఆదాయం తక్కువగా ఉంది. మాచర్ల, గురజాల ప్రాంతాలను అన్నివిధాలుగా అభివృద్ధి చేసి ఇతర ప్రాంతాలతో సమానంగా నిలుపుతాం," అని ఆయన భరోసా ఇచ్చారు. ఈ ప్రాంత రైతుల జీవనాడి అయిన వరికెపుడిశెల ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసే బాధ్యతను తానే స్వయంగా తీసుకుంటానని ప్రకటిం చారు. ఈ ప్రాజెక్టు ద్వారా 1.25 లక్షల ఎకరాలకు సాగునీరు, లక్ష మందికి తాగునీరు అందుతుందని వివరించారు. మొదటి దశలో 1.45 టీఎంసీలు, రెండో దశలో 6.3 టీఎంసీల సామర్థ్యంతో ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. అలాగే, జల్ జీవన్ మిషన్ ద్వారా రాబోయే మూడేళ్లలో ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామని తెలిపారు.

**- పోలవరం నుంచి నదుల అనుసంధానం వరకు**

రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును గత ప్రభుత్వం విధ్వంసం చేసిందని చంద్రబాబు ఆరోపించారు. "మేం 76 శాతం పనులు పూర్తి చేస్తే, ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసం మొదలుపెట్టి పోలవరం డయాఫ్రాం వాల్ కొట్టుకుపోయేలా చేశారు. కూటమి ప్రభుత్వం ఇప్పుడు పునర్నిర్మాణ పనులు చేపట్టింది. 2027 నాటికి పోలవరాన్ని పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం" అని ఆయన

2 లో..




## భారత్ మాపై దాడి చేస్తే... సౌదీ అరేబియాపై దాడి చేసినట్టే!



మన గళం, ఇంటర్నెట్ డెస్క్: అంతర్జాతీయ రాజ కీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఒకవేళ భారత్ తమపై సైనిక దాడికి పాల్పడితే, కొత్త రక్షణ ఒప్పం దం ప్రకారం సౌదీ అరేబియా తమకు అండగా నిలుస్తుందని పాకిస్థాన్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రియాద్‌లో పాకిస్థాన్, సౌదీ అరేబియాల మధ్య కుదిరిన నూతన భద్రతా ఒప్పందం ఇరు దేశాల మధ్య సైనిక సహకారాన్ని కొత్త శిఖరాలకు చేర్చింది. ఈ ఒప్పందం ప్రకారం, ఏ ఒక్క దేశంపై దాడి జరిగినా అది రెండు దేశాలపై జరిగిన దాడిగా పరిగణిస్తారు. శుక్రవారం ఒక పాకిస్థానీ న్యూస్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఖవాజా ఆసిఫ్ ఈ విషయాన్ని ధృవీకరించారు. "ఇందులో ఎలాంటి

2 లో..

## అమెరికాకే ప్రాణసంకటం..

### - వీసా ఫీజు పెంపుపై అమితాబ్ కాంత్



మన గళం, ఇంటర్నెట్ డెస్క్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజా నిర్ణయంపై నీతి ఆయోగ్ మాజీ సీఈవో అమితాబ్ కాంత్ తీవ్రంగా స్పంది ంచారు. హెచ్ 1బీ వీసా ఫీజును ఏకంగా లక్ష డాలర్లకు పెంచ డాన్ని ఆయన తప్పుబట్టారు. ఈ నిర్ణయం వెనక ట్రంప్ ఉద్దేశం ఏదైనప్పటికీ అంతిమంగా భారత్ కే ప్రయోజనం కలుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. బహుశా భారత ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయాలనే ఉద్దేశంతో ట్రంప్ ఈ నిర్ణయం తీసుకుని ఉండొచ్చని, అయితే అది అమెరికాకే తిప్పికొడుతుందని

2 లో..

# హెచ్1బీ వీసా ఫీజు పెంపు

ఆత్మగౌరవం దెబ్బతింటుందని, 140 కోట్ల మంది ప్రజల భవిష్యత్తును ఇతరుల చేతుల్లో పెట్టలేమని ఆయన అన్నారు. ప్రపంచ శాంతి, స్థిరత్వం కోసం ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న దేశం తప్పనిసరిగా ఆత్మనిర్భర్‌గా మారాలని ఆయన అభిప్రాయపడ్డారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాల విధానాలపై ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు చేశారు. దేశంలో నౌకా నిర్మాణాన్ని ప్రోత్సహించకుండా, విదేశీ నౌకలకు అద్దె చెల్లించడానికే వారు ప్రాధాన్యత ఇచ్చారని ఆరోపించారు. దీనివల్ల దేశంలో షిప్పింగ్ రంగం పూర్తిగా కుప్పకూలిందని, 90 శాతం వాణిజ్యం కోసం విదేశీ నౌకలపై ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా సరుకు రవాణా కోసం విదేశీ షిప్పింగ్ సంస్థలకు భారత్ ఏటా దాదాపు రూ.6 లక్షల కోట్లు చెల్లిస్తోంది. ఈ మొత్తం మన రక్షణ బడ్జెట్‌తో దాదాపు సమానం" అని మోదీ వివరించారు. అమెరికా ఇటీవల హెచ్-1బీ వీసాలపై భారీగా ఫీజులు విధించడం, భారత దిగుమతులపై సుంకాలు కొనసాగించడం వంటి పరిణామాల నేపథ్యంలో మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# మనకు ఒక బలహీన ప్రధాని ఉన్నారు



కథనాన్ని కూడా ఆయన తన పోస్టుకు జత చేశారు. 2017 జులై 5న కూడా తాను ఇదే విధంగా "భారత్‌కు బలహీన ప్రధాని ఉన్నారు" అని చేసిన పాత పోస్టును ఆయన గుర్తుచేశారు. అమెరికా తీసుకున్న ఈ నిర్ణయం వల్ల 71 శాతం హెచ్-1బీ వీసాలు కలిగి ఉన్న భారతీయులపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడనుంది. గతంలో 1,700 నుంచి 4,500 డాలర్ల మధ్య ఉన్న ఈ ఫీజును అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏకంగా లక్ష డాలర్లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. వీసా ప్రోగ్రామ్ దుర్వినియోగాన్ని అరికట్టి, దేశీయ అమెరికన్లకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకే ఈ చర్యలు తీసుకున్నట్లు అమెరికా ప్రభుత్వం తన ప్రకటనలో స్పష్టం చేసింది. ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వ విధానాలను తప్పుబట్టింది. కాంగ్రెస్ ఎంపీ మనోజ్ కుమార్ మాట్లాడుతూ, "ఒకవైపు ట్రంప్‌తో గొప్ప స్నేహం అంటారు, మరోవైపు భారతీయులపై ఇలాంటి భారం మోపుతున్నారు. ఆయన తనను తాను రాజులా భావిస్తున్నారు" అని విమర్శించారు. మరో కాంగ్రెస్ నేత సురేంద్ర రాజ్‌పుత్ మాట్లాడుతూ, "మోదీకి స్నేహితుడినని చెప్పుకుంటూనే అమెరికా శత్రువులా ప్రవర్తిస్తోంది. చాబహార్ పోర్టుపై ఆంక్షల నుంచి భారత వస్తువులపై 50 శాతం టారిఫ్‌ల వరకు అన్నీ మనకు వ్యతిరేకంగానే ఉన్నాయి" అని ఆరోపించారు.

హెచ్-1బీ వీసా అనేది అమెరికా కంపెనీలు టెక్నాలజీ, ఇంజనీరింగ్ వంటి రంగాలలో నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణులను తాత్కాలికంగా నియమించుకోవడానికి అనుమతించే ఒక వర్క్ పర్మిట్. ఏటా 85,000 వీసాలను జారీ చేస్తుండగా, తాజా నిర్ణయం భారతీయ టెకీలపై, వారిని నియమించుకునే అమెరికన్ టెక్ కంపెనీలపై కూడా తీవ్ర ప్రభావం చూపనుంది.

# భారత్ మాపై దాడి చేస్తే... సౌదీ అరేబియాపై దాడి చేసినట్టే!

సందేహం లేదు. పాకిస్థాన్‌పై దాడి జరిగినా, సౌదీ అరేబియాపై దాడి జరిగినా మేమిద్దరం కలిసి సంయుక్తంగా ప్రతిఘటిస్తాం. అయితే, ఇది ఏ ఒక్క దేశానికీ వ్యతిరేకంగా కుదిరిన ఒప్పందం కాదు, కేవలం మా రక్షణ కోసమే" అని ఆయన స్పష్టం చేశారు. ఈ ఒప్పందాన్ని నాటో కూటమిలోని ఆర్టికల్ 5తో పోలుస్తున్నారు. దాని ప్రకారం కూడా ఒక సభ్య దేశంపై దాడి జరిగితే కూటమిలోని అన్ని దేశాలపై జరిగిన దాడిగా భావిస్తారు. ఈ ఒప్పందంలోని అత్యంత కీలకమైన అంశం ఏమిటంటే, అవసరమైతే పాకిస్థాన్ సైనిక సామర్థ్యాలను, చివరికి అణ్వాయుధాలను కూడా సౌదీ అరేబియా తన రక్షణ కోసం వాడుకోవచ్చు. "మా పూర్తి సైనిక సామర్థ్యాలు ఈ ఒప్పందం కింద సౌదీకి అందుబాటులో ఉంటాయి" అని ఆసిఫ్ అంతర్జాతీయ వార్తా సంస్థ రాయిటర్స్‌కు తెలిపారు. ఈ విషయాన్ని సౌదీ అరేబియాకు చెందిన ఒక సీనియర్ అధికారి కూడా ధృవీకరించారు. ఇది అన్ని రకాల సైనిక వనరులను కలుపుకొని కుదిరిన సమగ్ర రక్షణ ఒప్పందం అని ఆయన పేర్కొన్నారు. ఈ పరిణామంపై భారత ప్రభుత్వం ఆచితూచి స్పందించింది. ఇది ఇరు దేశాల మధ్య చాలాకాలంగా ఉన్న సంబంధాన్ని అధికారికం చేసిందని, దీనివల్ల కలిగే ప్రభావాలను తాము పరిశీలిస్తున్నామని తెలిపింది. అయితే, ఈ ఒప్పందం భారత్‌కు కొత్త సవాల్ విసురుతుందని భౌగోళిక రాజకీయ విశ్లేషకులు ఇయాన్ బ్రెమర్ అభిప్రాయపడ్డారు. "భారత్‌కు పాకిస్థాన్‌తో తీవ్రమైన సరిహద్దు సమస్యలు ఉన్నాయి. భవిష్యత్తులో మరో సైనిక ఘర్షణ జరిగే అవకాశం ఉంది. అలాంటి సమయంలో సౌదీ అరేబియా పాకిస్థాన్‌కు మద్దతుగా వస్తుందన్న విషయాన్ని భారత్ తన వ్యూహాల్లో తప్పక పరిగణనలోకి తీసుకోవాలి. ఇది నిస్సందేహంగా భారత్‌కు పరిస్థితులను మారుస్తుంది" అని ఆయన ఒక టీవీ ఛానెల్‌కు వివరించారు. అమెరికాపై భద్రతాపరమైన ఆధారపడటాన్ని తగ్గించుకునేందుకే సౌదీ అరేబియా ఇలాంటి ఒప్పందాలు చేసుకుంటోందని, ఇది పాకిస్థాన్‌ను భౌగోళికంగా బలోపేతం చేస్తుందని బ్రెమర్ విశ్లేషించారు.

# అమెరికాకే ప్రాణసంకటం..

ఆయన వ్యాఖ్యానించారు. ఈ నిర్ణయం వల్ల ఏర్పడే పరిణామాలు భారత్‌కు టర్బోఛార్జ్‌లా పనిచేస్తాయని అన్నారు. అమెరికాలోని కంపెనీలు విదేశీ ఉద్యోగులను నియమించుకునేందుకు దరఖాస్తు చేసే హెచ్ 1బీ వీసాపై ట్రంప్ తాజాగా దృష్టి సారించారు. దేశంలోని యువతకు ఉద్యోగ అవకాశాలు పెంచాలనే ఉద్దేశంతో ఈ వీసా ఫీజును పెంచినట్లు అమెరికా నిపుణులు చెబుతున్నారు. ఈ నిర్ణయంతో విదేశీ ఉద్యోగులను నియమించుకునే విషయంలో కంపెనీలు వెనక్కి తగ్గుతాయన్నదే ట్రంప్ ఉద్దేశమని అంటున్నారు. ఫలితంగా అమెరికన్లకు అవకాశాలు పెరుగుతాయని వాదిస్తున్నారు. అయితే, ట్రంప్ నిర్ణయం అంతిమంగా అమెరికాకే చేటు చేస్తుందని అమితాబ్ కాంత్ తెలిపారు. వీసా ఫీజు పెంపు వల్ల అమెరికాకు వెళ్లే భారత నిపుణుల సంఖ్య తగ్గుముఖం పడుతుందని వివరించారు. దీని ప్రభావం అమెరికా ఆర్థిక వ్యవస్థపై గణనీయంగా ఉంటుందని తెలిపారు. హెచ్ 1బీ వీసా రెన్యూవల్ ఫీజును పెంచడం ద్వారా అమెరికాలోని భారత ఉద్యోగులకు ట్రంప్ ఓ చక్కటి అవకాశం కల్పించారని, మాతృదేశానికి సేవలందించే మార్గం చూపారని ఆయన పేర్కొన్నారు.

## ఉల్లి రైతులను ఆదుకునేందుకు
# సీఎం చంద్రబాబు అన్నివిధాలా కృషి

రూపాయలకు పైగా భారం పడినప్పటికీ సీఎం చంద్రబాబు వెనక్కు తగ్గకుండా రైతులకు మేలు చేసేందుకు ముందుకు వచ్చినట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఈ ఆర్థిక సహాయం ద్వారా 24,218 మంది రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. రైతులకు మేలు చేస్తుంటే ఓర్వలేని వైసీపీ నాయకులు ప్రభుత్వంపై బురదజల్లుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో ఉల్లి ధరలు పతనమైనప్పటికీ పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం మాత్రం రైతు శ్రమకు గౌరవం ఇచ్చి న్యాయమైన ధరలు రావడానికి కృషి చేస్తోందన్నారు. పంటలకు ధరలు పడిపోతే ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు అండగా నిలుస్తోందన్నారు. ఏడాదికి రూ.20వేలు పెట్టుబడి సాయం ఇస్తామన్న విధంగానే మొదటి విడతలో రూ.7వేలు జమచేశామన్నారు. ఉల్లి రైతులకు అండగా నిలబడేందుకు కిలో రూ.12 చొప్పున ప్రభుత్వం తరపున కొనుగోళ్లు చేశామన్నారు. ఇప్పుడు హెక్టారుకు రూ.50వేలు చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు ఆయన తెలిపారు. గతంలో సీఎంగా చంద్రబాబు నాయుడు ఉన్న సమయంలో కూడా ఉల్లి రైతులకు మద్దతు ధర ఇచ్చి ఆదుకున్నారని మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు.

# ఉల్లి రైతులకు నగదు సాయం అభినందనీయం

అందించేందుకు ముందుకు వచ్చిన ప్రభుత్వం, రైతుల సంక్షేమం కోసం వెనకడుగు వేయకూడదని స్పష్టం చేసిందన్నారు. గత వైసీపీ పాలనలో అనేక సార్లు ఉల్లి ధరలు పతనమయ్యాయని, అయితే అప్పటి ముఖ్యమంత్రి జగన్ ఉల్లి రైతులను పట్టించుకోలేదని ఆరోపించారు. రైతుల కష్టాలు తెలియని జగన్ నాడు మాటలకే పరిమితమై అన్నదాతలను నిలువునా ముంచాడని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం మాటల్లో కాదు చేతల్లో చూపిస్తుందని, రైతు శ్రమకు గౌరవించి వారికి న్యాయమైన ధరలు రావడానికి కృషి చేస్తుందని ఆయన తెలిపారు.

# మాచర్లలో అరాచకాలను సహించం

పునరుద్ఘాటించారు. రాష్ట్రంలోని నదుల అనుసంధానంపై కూడా ఆయన కీలక ప్రకటన చేశారు. ఇప్పటికే గోదావరి-కృష్ణా నదులను కలిపామని, త్వరలోనే గోదావరిని వంశధారతో, ఆ తర్వాత పెన్నా నదితో అనుసంధానిస్తామని తెలిపారు. సమర్థవంతమైన నీటి నిర్వహణ వల్లే ఈ ఏడాది రాష్ట్రంలోని 94 శాతం రిజర్వాయర్లు నిండాయని గుర్తుచేశారు. ఈ సందర్భంగా మాచర్ల నియోజకవర్గానికి పలు వరాలు ప్రకటించారు. మాచర్ల మున్సిపాలిటీ అభివృద్ధికి అదనంగా రూ. 50 కోట్లు కేటాయిస్తున్నామని, వంద పడకల ఆసుపత్రిని కూడా మంజూరు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 100 పడకల ఆసుపత్రి నిర్మించాలనే ఆలోచన ఉందన్నారు. రైతుల కోరిక మేరకు ఈ ప్రాంతానికి మిర్చి బోర్డు తీసుకురావడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పంట నాణ్యతపై దృష్టి పెట్టాలని రైతులకు సూచిస్తూ, అధిక దిగుబడి కోసం యూరియా వంటివి వాడొద్దని, ఇప్పుడు అంతర్జాతీయంగా పంటలను పరీక్షించాకే కొనుగోలు చేస్తున్నారని గుర్తుచేశారు.




# ఈసీ సంచలన నిర్ణయం..

చేసింది. ఒకటి కాదు రెండు కాదు.. దేశవ్యాప్తంగా ఏకంగా 474 పార్టీల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ 474లో రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిసి ఏకంగా 26 పార్టీలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ నుంచి 17, తెలంగాణ నుంచి 9 పార్టీలు ఉన్నాయి. ఆరేళ్లలో ఒక్క ఎన్నికల్లో కూడా పోటీ చేయకపోవడంతో ఈసీ ఈ నిర్ణయం తీసుకుంది. ఆగస్టులో 334 పార్టీలను రద్దు చేయగా.. తాజాగా రద్దు చేసిన 474తో కలిపి మొత్తంగా రెండు నెలల్లో 808 పార్టీలను ఈసీ రద్దు చేసింది. రిజిస్ట్రేషన్ రద్దు అయిన పార్టీలు చాలా కాలంగా ఎన్నికల్లో పాల్గొనడం లేదు. అందుకే వాటిని జాబితా నుంచి తొలగించాలని ఈసీ నిర్ణయించింది. ఆంధ్ర ప్రదేశ్ నుండి ఆల్ ఇండియా లిబరల్ పార్టీ, ఆల్ ఇండియా మంచి పార్టీ, భారత ప్రజా స్పందన పార్టీ, భారతీయ చైతన్య పార్టీ, భారతీయ సధర్మ స్థాపన పార్టీ, గ్రేట్ ఇండియా పార్టీ, జై ఆంధ్రా పార్టీ, జై సమైక్యాంధ్ర పార్టీ, పెదల పార్టీ, పేదరిక నిర్మూలన పార్టీ, రాజకీయ ఎసెన్షియల్ పార్టీ, ప్రజాపాలనా పార్టీ, కచ్చితత్వ పార్టీ, రాయలసీమ పరిరక్షణ సమితి, సమైక్య తెలుగు రాజ్యం, వెనుకబడిన తరగతుల మహిళా రైతుల పార్టీ, వైఎస్ఆర్ బహుజన పార్టీల రిజిస్ట్రేషన్ రద్దు అయింది. ఇక తెలంగాణలో లోక్ సత్తా పార్టీ రిజిస్ట్రేషన్ కూడా రద్దు అయింది. మాజీ ఐఏఎస్ జయప్రకాశ్ నారయణ స్థాపించిన లోక్‌సత్తా పార్టీ గతంలో రాష్ట్ర రాజకీయాల్లో ప్రముఖ పాత్ర పోషించింది. లోక్ సత్తాతో పాటు ఆల్ ఇండియా ఆజాద్ పార్టీ, ఆల్ ఇండియా బిసి ఓబిసి పార్టీ, బిసి భారత్ దేశం పార్టీ, భారత్ లేబర్ ప్రజా పార్టీ, మహాజన మండలి పార్టీ, నవభారత్




నేషనల్ పార్టీ, తెలంగాణ ప్రగతి సమితి వంటి పార్టీల రిజిస్ట్రేషన్ రద్దు చేసింది ఈసీ. అలాగే మరి కొన్ని నెలల్లో ఎన్నికల జరగనున్న తమిళనాడులో ఏకంగా 42 పార్టీల రిజిస్ట్రేషన్ రద్దు చేసింది. ఈ రద్దు తర్వాత దేశంలో ఇప్పుడు ఆరు గుర్తింపు పొందిన జాతీయ పార్టీలు, 67 రాష్ట్ర గుర్తింపు పొందిన పార్టీలు ఉన్నాయి. ఇవి కాకుండా 2,046 రిజిస్టర్ పార్టీలు ఉన్నాయి.

# అనారోగ్య సమస్యలతో వృద్ధ దంపతుల ఆత్మహత్య

- కూల్‌డ్రింక్‌లో పురుగుల మందు తాగి బలవన్మరణం
- కిటికీలు పగలగొట్టి చూసిన కుమారుడికి షాక్
- కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు
- వి.టి. అగ్రహారంలో అలుముకున్న విషాదఛాయలు

మన గళం, అమరావతి : ఏపీలోని విజయనగరం జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. అనారోగ్య సమస్యలను తట్టుకోలేక ఓ వృద్ధ జంట బలవన్మరణానికి పాల్పడిన ఘటన స్థానికంగా కన్నీరు పెట్టిస్తోంది. ఈ హృదయ విదారక ఘటన జిల్లాలోని వి.టి. అగ్రహారంలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. వి.టి. అగ్రహారానికి చెందిన సత్యనారాయణ (60), ఆయన భార్య పార్వతి (55) గత కొంతకాలంగా తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఎన్ని ఆసుపత్రులు తిరిగినా, ఎంత వైద్యం చేయించుకున్నా వారి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడలేదు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆ దంపతులు, ఇక బతకలేమని భావించి కఠిన నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో శీతలపానీయంలో పురుగుల మందు కలుపుకుని తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఉదయం ఎంతసేపటికీ తల్లిదండ్రులు గది నుంచి బయటకు రాకపోవడంతో వారి కుమారుడికి అనుమానం వచ్చింది. కిటికీలోంచి చూడగా, తల్లిదండ్రులు మంచంపై నిర్జీవంగా పడి ఉండటం చూసి షాక్‌కు గురయ్యాడు. వెంటనే స్థానికుల సహాయంతో కిటికీలు పగలగొట్టి లోపలికి వెళ్లి చూడగా, అప్పటికే వారు మృతి చెందినట్లు గుర్తించాడు. కుమారుడి ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనారోగ్యంతో జీవచ్ఛవాల్లా బతకడం కంటే చావే మేలని భావించి ఈ దంపతులు ఆత్మహత్య చేసుకున్నారని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



## పరిసరాల శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత




మనగళం, కర్నూలు క్రైం : పరిసరాల శుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత అని, ఈ రోజు మనం తీసుకునే చర్యలు రేపటి తరాల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని సబ్ డివిజన్ లు, పోలీసు హెడ్ క్వార్టర్స్, సర్కిల్ పోలీస్ స్టేషనులు, పోలీస్ స్టేషన్లలో శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పోలీసు స్టేషన్, ఆవరణలు, పరిసరాలను పరిశుభ్రం చేశారు. పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ స్థాయి అధికారులు, సీఐలు, ఎస్సైలు, కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.



## కాంతి కిరణం... నారాయణ



మనగళం, కర్నూలు సిటీ : బహుజనులకు విద్య అందుబాటులో లేని సమయంలో విద్య కోసం పోరాడిన మహనీయులు, కారు చీకట్లో కాంతి కిరణం నారాయణగురు అని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి అన్నారు. కర్నూలు నగరంలోని స్థానిక బి క్యాంపు నందలి ఐక్య వేదిక జిల్లా కార్యాలయంలో సామాజిక సంఘసంస్కర్త నారాయణగురు 97వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ సామాజిక సమానత్వం కోసం, అంటరానితనానికి వ్యతిరేకంగా నారాయణగురు పోరాటం చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి మాట్లాడుతూ దేవాలయాలనే పాఠశాలలగా మార్చి చదువు నేర్పించిన గొప్ప వ్యక్తి నారాయణగురు అని పేర్కొన్నారు. నారాయణగురు ఆలోచనా విధానాన్ని కొనసాగిస్తూ మహిళా ఐక్య వేదిక పనిచేస్తుంది ఆమె తెలిపారు.

## రేపు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో సెప్టెంబర్ 22 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రజలు తమ సమస్యలను వివరిస్తూ వినతులు అందజేసి పరిష్కరించుకోవాలని సూచించారు. జిల్లా కేంద్రం కర్నూలుతో పాటు అన్ని మండల కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాలు, డివిజన్ కేంద్రాలలోనూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రజలు తమ వినతులను అధికారులకు అందజేసి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. అర్జీల పరిష్కారం కోసం కార్యాలయాలకు రావాల్సిన అవసరం లేదని, 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవాలని ప్రజలకు సూచించారు. అదేవిధంగా అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందనే విషయ తెలుసుకునేందుకు కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేయాలని సూచించారు. అలాగే మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వీ డాట్ ఇన్ వెబ్సైట్ లో ప్రజలు అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

## ఆరువేల మొక్కలతో 'గ్రీన్ సిటీ'నిర్మాణానికి పునాది

- నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్
- మొక్కల సంరక్షణలో ప్రజల సహకారం కీలకం
- ప్రతి ఇంటా, ప్రతి వీధిలో పచ్చదనం సంకల్పం



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు నగరాన్ని గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు ఒకే రోజు ఆరు వేల మొక్కలతో బలమైన పునాది వేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. నాటిన మొక్కలను కాపాడటంలో ప్రజల సహకారం అత్యంత కీలకమన్నారు. ప్రజలందరూ మొక్కలను బాధ్యతగా సంరక్షించేందుకు సంకల్పిస్తే, భవిష్యత్తులో కర్నూలు ఆకుపచ్చటి నగరంగా అవతరిస్తుందని కమిషనర్ విశ్వనాథ్ పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం హరితాంధ్ర అంశంపై పెద్దపాడు రహదారిలో కమిషనర్, అధికారులు కలిసి మొక్కలు నాటారు. అలాగే "స్వచ్ఛత హి సేవ 2025" కార్యక్రమంలో భాగంగా డివైడర్లపై మొక్కలు నాటారు. అదేవిధంగా కమిషనర్ నగరపాలక కార్యాలయంలో, సంకల్ బాగ్ వద్ద ఉచిత మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా మార్చడమే తమ ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని, గత మూడు మాసాలుగా 12 వేల మొక్కలు నాటినట్లు వెల్లడించారు. శనివారం 6 వేల మొక్కలు ఉచితంగా పంపిణీ చేసి, వాటిని నాటి సంరక్షించేలా ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. ఈ ఏడాది 30 వేల మొక్కలు నాటాలని సంకల్పించామని, ఇప్పటికి 18 వేల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. నవంబర్ నాటికి మరో 12 వేల మొక్కలు నాటుతామన్నారు. ఎన్‌క్యాప్ నిధులతో వీలైనన్ని ఎక్కువ మొక్కలు నాటేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని, గ్రీన్ సిటీ నిర్మాణానికి ప్రజలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, యువత, విద్యార్థులు ముందడుగు వేయాలని కమిషనర్ కోరారు.



**- ప్రతి ఇంటా, ప్రతి వీధిలో పచ్చదనం సంకల్పం**

నగరంలోని ప్రతి సచివాలయ పరిధిలో ఉచిత మొక్కల పంపిణీ కార్యక్రమాలు ఆడంబరంగా జరిగాయి. స్థానిక కార్పొరేటర్ల చేతుల మీదుగా మొక్కల పంపిణీ కార్యక్రమాలు జరిగాయి. ప్రతి ఇంట్లో, ప్రతి వీధిలో పచ్చదనం సంకల్పం వెల్లువెత్తింది. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, హార్టికల్చర్ ఏడీ విజయలక్ష్మి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఇన్‌ఛార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, డీఈఈ గిరిరాజ్, కృష్ణలత, ఏఈ జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

## అనధికార నిర్మాణాలను గుర్తించండి

- ప్రతి సచివాలయ పరిధిలో ముగ్గురు సభ్యులతో బృందం
- ఎల్.ఆర్.ఎస్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : నగరంలోని సచివాలయాల వారీగా అనధికార లేఅవుట్లు, నిర్మాణాలను గుర్తించి, వాటిపై తీసుకున్న చర్యలపై నివేదికలు సమర్పించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ ఆదేశించారు. శనివారం ఆయన నగరపాలక కార్యాలయంలో పట్టణ ప్రణాళిక అధికారులతో, సచివాలయ స్థాయి బృందాలతో సమీక్ష నిర్వహించారు. ప్లానింగ్, అమెనిటీస్, వెల్ఫేర్ కార్యదర్శులు టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షలో పాల్గొన్నారు. ప్రతి సచివాలయ పరిధిలో ప్లానింగ్, అమెనిటీస్, వెల్ఫేర్ కార్యదర్శులు సంయుక్త బృందంగా ఏర్పడి, క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. ప్రతి బిల్డింగ్ అప్రూవల్ ప్లాన్‌కు అనుగుణంగా ఉందా? లేక విరుద్ధంగా ఉందా అనేది చెక్‌లిస్ట్ ప్రకారం పరిశీలించాలని, విరుద్ధంగా ఉన్న నిర్మాణ వివరాలను పట్టణ ప్రణాళిక విభాగానికి పంపాలని ఆదేశించారు. వాటిపై సంబంధిత అధికారులు తీసుకున్న చర్యలపై సమగ్ర వివరాలతో నివేదిక ఇవ్వాలని కమిషనర్ ఆదేశించారు. అదనపు ఫ్లోర్లు, అనధికార నిర్మాణాలపై చర్యలు తీసుకోకపోవడానికి కారణాలు, తీసుకున్న చర్యలు వంటి అంశాలతో భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలపై కూడా నివేదిక ఇవ్వాలని కమిషనర్ పేర్కొన్నారు. అలాగే అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, ఇందులో నిర్లక్ష్య వైఖరి తగదని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, సూపరింటెండెంట్ సుబ్బన్న, డీసీపీ వెంకట రమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు అంకితభావంతో విధులు నిర్వర్తించాలి




- బయటకు వెళ్తే మూవ్‌మెంట్ రిజిస్టర్‌లో నమోదు చేయండి
- నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : ప్రభుత్వ ఉద్యోగులు అంకితభావంతో విధులు నిర్వర్తించాలని, ప్రజల సమస్యలకు పరిష్కరం చూపాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ సూచించారు. శనివారం ఆయన సంకల్ బాగ్ 123, 124వ సచివాలయాలను తనిఖీ చేశారు. 123వ సచివాలయంలో ధ్రువీకరణ పత్రాల జారీ విషయంలో జాప్యంపై కమిషనర్ అసహనం వ్యక్తం చేశారు. కార్యదర్శులు బయటకు ఎక్కడికి వెళ్ళినా తప్పనిసరిగా మూవ్‌మెంట్ రిజిస్టర్‌లో వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాల గురించి ప్రజలు అడిగినా సమాచారాన్ని స్పష్టంగా, సంయమనంతో వివరించాలని సూచించారు. ప్రజల నుండి ఫిర్యాదులు వస్తే, విచారణ జరిపి అవసరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మహిళల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యం



మనగళం, కర్నూలు సిటీ : మహిళల ఆరోగ్య సంరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధార్యం ఇస్తున్నాయని కోడుమూరు బీజేపీ అసెంబ్లీ రూరల్ మండల అధ్యక్షులు బెస్తఈరన్న తెలిపారు. స్టాంటన్ పురం పట్టణ ఆరోగ్య కేంద్రం నందు శనివారం మెడికల్ క్యాంపులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ రెండవ తేదీ విజయదశమి వరకు మెడికల్ క్యాంపులు జరుగు తాయన్నారు. స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ క్యాంపులల్లో అక్క చెల్లెమ్మలంతా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆరోగ్య కేంద్రం స్టంటాన్‌పురం డాక్టర్ పెసాల మౌనిక మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ ప్రవేశ పెట్టిన ఆయుష్మాన్ భారత్ హెల్త్ సెంటర్లు నిరుపేద ప్రజలకు రూపాయ ఖర్చు లేకుండా ఏంతో ప్రయోజనంగా ఉందన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ యమ్ వెంకటస్వామి, జయమ్మ, స్టాఫ్ నర్సు గంగమ్మ, వీరభద్రయ్య, ల్యాబ్ టెక్నీషియన్ వి సురేష్, డియోబి శివకుమార్, ఎల్‌జిఎస్ రుక్మిని, అంబేద్కర్ నగర్ సచివాలయం వార్డ్ ఆరోగ్య కార్యదర్శి కృష్ణ, వై అనురాధ, మమతనగర్ సచివాలయం వార్డ్ ఆరోగ్య కార్యదర్శి మారమ్మ, బాలాజీనగర్ సచివాలయం వార్డ్ ఆరోగ్య కార్యదర్శి బుజ్జమ్మ, లక్ష్మినగర్ సచివాలయం వార్డ్ ఆరోగ్య కార్యదర్శి ధనలక్ష్మి, కప్పల్ నగర్ సచివాలయం వార్డ్ ఆరోగ్య కార్యదర్శి ఆనంద్వమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రేపటిలోగా అమెరికా వచ్చేయండి..
## హెచ్-1బీ వీసాదారులకు మైక్రోసాఫ్ట్ ఆదేశాలు..

మనగళం, హెచ్-1బీ వీసాదారుల వార్షిక రుసుం లక్ష డాలర్లు విధిస్తూ యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేశారు. ఈ నేపథ్యంలో టెక్ కంపెనీలు అలర్ట్ అయ్యాయి. ఇతర దేశాల్లో ఉన్న హెచ్-1బీ, హెచ్-4 వీసాదారులు రేపటి (సెప్టెంబరు 21)లోపు అమెరికాకు తిరిగి రావాలని మైక్రోసాఫ్ట్ తమ ఉద్యోగులకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఈ మేరకు అంతర్గత ఈ-మెయిల్ పంపించినట్లు రాయిటర్స్ కథనాలు ప్రచురించింది. అయితే, యూఎస్ లోనే విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు మంచి భవిష్యత్ కోసం ఇక్కడే తమ పనిని కొనసాగించాలని ఆ సంస్థ సూచించినట్లు తెలుస్తుంది. అయితే, డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయంతో ఐటీ రంగంపై తీవ్ర ప్రభావం పడుతుందనే ఆందోళనల నేపథ్యంలోనే మైక్రోసాఫ్ట్ తమ ఉద్యోగులకు ఈ మేరకు సూచనలు జారీ చేసింది. దీంతో పాటు ప్రముఖ టెక్ కంపెనీలైన ఇన్ఫోసిస్, విప్రో, కాగ్నిజెంట్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ లాంటి సంస్థలు నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణులను అమెరికా ప్రాజెక్టులలో ఉంచడానికి చాలా కాలంగా హెచ్-1బీ వీసాలను ఉపయోగిస్తున్నాయి. కాగా, హెచ్-1బీ వీసా దరఖాస్తుదారులకు లాటరీ విధానం ఉంది.. తొలుత లాటరీ దరఖాస్తుకు సాధారణ ఛార్జీలు కట్టాల్సి ఉండేది.. లాటరీలో ఎంపికైతే అదనపు ఛార్జీలు చెల్లించాల్సి ఉండేది. చాలా సందర్భాల్లో కంపెనీలే వీసా ఛార్జీలను భరిస్తుంటాయి. తాజాగా, ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఐటీ కంపెనీలకు పెను భారంగా మారబోతుంది. ఇకపై యూఎస్ వేదికగా పని చేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకోవడానికి జారీ చేసే ఒక్కో వీసాపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# దసరా మహోత్సవాలు



మనగళం శ్రీశైలం : శ్రీశైలమహాక్షేత్రములో ఈ నెల 22 నుండి అక్టోబరు 2వ తేదీ వరకు దసరా మహోత్సవాలు నిర్వహించబడుతాయి. ఉత్సవరోజులలో శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరిపించేలా చర్యలు తీసుకోవడం జరిగింది అదేవిధంగా వైదిక కార్యక్రమాల నిర్వహణలో సమయపాలన ఖచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు శ్రీస్వామివారికి విశేష అర్చనలు, అమ్మవారికి ప్రత్యేకపూజలు, రుద్రయాగం, చండీయాగం, అమ్మవారి ఉత్సవమూర్తికి నవదుర్గ అలంకరణలు, స్వామిఅమ్మవార్లకు వివిధ వాహనసేవలను నిర్వహిస్తాం. సెప్టెంబరు 22 తేదీన ఉదయం 9.00 గంటలకు అమ్మవారి ఆలయ యాగశాల ప్రవేశముతో ఉత్సవాలు ప్రారంభించబడుతాయి. ప్రారంభపూజలలో వేదస్వస్తి, ఉత్సవసంకల్పం, గణపతిపూజ, పుణ్యాహవచనం, కంకణపూజ, దీక్షాసంకల్పం, ఋత్విగ్వరణం, అఖండదీపస్థాపన, వాస్తుపూజ, మండపారాధన, చండీకలశస్థాపనలు జరిపించబడుతాయి. తరువాత 9.30 గంటల నుండి స్వామివారి ఆలయములో యాగశాలప్రవేశము, చతుర్వేద పారాయణలు, శివసంకల్పం, గణపతిపూజ అఖండదీపస్థాపన, వాస్తుపూజ, శ్రీదేవికలశస్థాపన, జరిపించబడుతాయి. ఉత్సవాలలో రుద్రపారాయణ, చండీపారాయణ, అమ్మవారికి శ్రీచక్రార్చన, విశేషకుంకుమార్చనలు, సువాసినీపూజ, కాళరాత్రిపూజ జరిపించబడుతాయి. లోకకల్యాణం కోసం ఉత్సవాలలో ప్రతీరోజు జపాలు, పారాయణలు జరిపించబడతాయి. దసరా సందర్భంగా అక్టోబరు 1వ తేదీ, మహర్నవమిరోజున రాష్ట్రప్రభుత్వం వారిచే శ్రీస్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించబడుతాయి. అక్టోబరు 2 తేదీన ఉదయం యాగపూర్ణాహుతి, కలశోద్వాసన, అవబృథం తదితర కార్యక్రమాలు జరిపించబడుతాయి. అక్టోబరు 2 వతేది విజయదశమి సందర్భంగా సాయంకాలం జరుపబడే తెప్పోత్సవంతో ఉత్సవాలు ముగియనున్నాయి. ఆర్జితసేవలలో ఉత్సవాలందు ప్రతీరోజు స్వామివారి అభిషేకం, అమ్మవారి కుంకుమార్చన, కల్యాణోత్సవం యథావిధిగా జరిపించబడుతాయి. అయితే ఉత్సవాలలో ఆర్జితసేవలందు గతములో వలనే గణపతిహోమం, చండీహోమం, రుద్రహోమం, మృత్యుంజయ హోమం, లక్ష కుంకుమార్చన, నవావరణపూజ, సువర్ణపుష్పార్చన, ఉదయాస్తమానసేవ, ప్రదోషకాలసేవ నిలుపుదల చేయబడ్డాయి. భక్తులు ఆయా ఉత్సవ విశేషాలను వీక్షించేందుకు వీలుగా గంగాధర మండపం వద్ద ఎల్.ఈ.డి స్క్రీను ఏర్పాటు శ్రీస్వామిఅమ్మవార్ల గ్రామోత్సవంలో జానపద కళారూపాల ప్రదర్శన అదేవిధంగా క్యూకాంప్లెక్స్‌ని భక్తులకు నిరంతరం మంచినీరు, అల్పాహారాల ఏర్పాటు ఉత్సవాలలో ఆయా ఉత్సవాల విశేషాలు తెలిసేవిధంగా తగు బోర్డులను ఏర్పాటు భక్తులకు, స్థానికులకు వైద్యసేవలు అందించే వీలుగా దేవస్థానం వైద్యశాలలో అవసరమైన మేరకు. ఔషధాలను సిద్ధంగా ఉంచేలా ఏర్పాట్లు ఉత్సవాలలో ఆలయప్రాంగణము, ఆలయ పరిసరాలతో పాటు శివ వీధులలో (మాడవీధులలో) కూడా ఉత్సవ వాతావరణం ప్రతిబింబించే విధంగా ఆలయ ప్రాకార కుడ్యానికి కూడా విద్యుద్దీపాలంకరణ ఏర్పాటు. ఉత్సవాల సందర్భంగా సంప్రదాయపద్ధతిలో తగిన విధంగా ప్రత్యేకంగా పుష్పాలంకరణ ఏర్పాటు ఉత్సవాలను పురస్కరించుకుని ప్రతీరోజూ నిత్య కళావేదికపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ.

ఉత్సవాలలో విశేష అలంకారములు వాహనసేవలు

శ్రీ అమ్మవారి అలంకారం

22.09.2025 పాడ్యమి %-% సోమవారం, శైలపుత్రిజి, భృంగీవాహనసేవ

23.09.2025 విదియ మంగళవారం, బ్రహ్మచారిణిజి, మయూరవాహనసేవజి

24,09,2025 తదియ - బుధవారం ,చంద్రఘంట, రావణవాహనసేవజి

కైలాసవాహన సేవ-

25.09.2025, చవితి గురువారం, కూష్మాండదుర్గ, శేషవాహనసేవజి

26.09.2025- చవితి శుక్రవారం, స్కందమాత, హంసవాహనసేవ,

పుష్పపల్లకీ సేవ

27.09.2025- పంచమి శనివారం, కాత్యాయనిజి, గజవాహనసేవజి

28.09.2025- షష్ఠి ఆదివారం, కాళరాత్రిజి, నందివాహనసేవ

29.09.2025- సప్తమి సోమవారం, సిద్ధిదాయినిజి, కైలాస వాహనసేవ

30,09,2025- అష్టమి మంగళవారం, రమావాణీ సేవిత, అశ్వవాహనసేవ

01.10.2025 దశమి - గురువారం

రాజరాజేశ్వరి అలంకారం శ్రీభ్రమరాంబాదేవి

శ్రీస్వామి అమ్మవార్లకు అలంకారం, నందివాహనసేవ (ఆలయ ఉత్సవము) శమీపూజ తెప్పోత్సవం

# గోడపత్రికల ఆవిష్కరణ సందర్బంగా కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి బి నవీన్ పాటి పిలుపు





మన గళం కోడుమూరు: రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ ఉపాధ్యాయులకు, సంబంధించిన విద్యారంగ సమస్యలు , ఆర్థిక సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్న డిమాండ్లతో రాష్ట్రవ్యాప్తంగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 15 వ తేదీ నుండి 19 తేది వరకు రాష్ట్ర వ్యాప్తంగా %ఖుఖీ% నిర్వహించిన రణభేరి కార్యక్రమం లో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు. అయినప్పటికీ ప్రభుత్వం నుంచి ఎటువంటి సానుకూల నిర్ణయం రానందున సెప్టెంబర్ 25 వ తేదీన శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం గుంటూరు నందు రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు కర్నూలు జిల్లా నుంచి పెద్ద ఎత్తున ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు హాజరై సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని కోరుతూ శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల కోడుమూరు నందు రణభేరి గోడపత్రికలను ఆవిష్కరిస్తూ గుంటూరు రణభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి బి నవీన్ పాటి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో %ఖుఖీ% మండల అధ్యక్షులు.కే మధు శేఖర్ మండల ప్రధాన కార్యదర్శి మారెప్ప జిల్లా నాయకులు మద్దిలేటి ,కృష్ణవేణి, విజయలక్ష్మి, ఉమాదేవి, షఫీ, మల్లికార్జున రెడ్డి, ప్రసాద్, గోవిందు,ఉస్మాన్, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకుల సంక్షేమానికి టీజీవి కుటుంబం పాటుపడుతుంది





మనగళం, కర్నూలు సిటీ : వాల్మీకుల సంక్షేమానికి టీజీవి కుటుంబం పాటుపడుతుందని వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ సంజీవ లక్ష్మి, మాజీ కార్పొరేటర్ రామాంజనేయులు, నాయకులు నంది మధు, దశరథ రామనామనాయుడు తదితరులు పేర్కొన్నారు. నగరంలోని కర్నూలు అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడారు. కర్నూల్ నగరంలో వాల్మీకి మహర్షి విగ్రహాన్ని తొలగించేందుకు మేయర్ బి.వై రామయ్య చేసిన ప్రయత్నం వెనక రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్, రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ల ప్రమేయం ఉందంటూ మొన్నటి వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ఇటీవల తెలుగుదేశం పార్టీలో చేరిన బేతం కృష్ణుడు చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. కర్నూల్ నగరంలో ఏర్పాటుచేసిన వాల్మీకి మహర్షి రాతి విగ్రహాన్ని తొలగించేందుకు నగర మేయర్ బి వై రామయ్య ప్రయత్నిస్తే దాని వెనుక రాష్ట్ర మంత్రి టీజీ భరత్, రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ల ప్రమేయం ఉందని ఎలా చెబుతారని ప్రశ్నించారు. కర్నూల్ నగరంలో కులమతాలు, రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవ చేయడంలో టీజీవి కుటుంబం ఎంతో కాలంగా కృషి చేస్తుందని తెలియజేశారు . కర్నూల్ లో అన్ని సామాజిక వర్గాలతో పాటు వాల్మీకుల సంక్షేమానికి టీజీవి కుటుంబం పాటుపడుతుందని తెలియజేశారు. కర్నూలు ఎమ్మెల్యేగా నగరం అభివృద్ధితో పాటు రాష్ట్ర మంత్రిగా రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటుకు టీజీ భరత్ అలుపెరుగని కృషి చేస్తున్నారని చెప్పారు. అలాంటి వారిపై బురదజల్లె ప్రయత్నం చేయడం ఎంతవరకు సబమని ప్రశ్నించారు. ఇలాంటి అవాస్తవ ప్రచారాలను వాల్మీకి సోదరి సోదరీమణులు ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని తెలియజేశారు. కర్నూల్ నగరంలో ఎంతో మంది మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసిన ఘనత టీజీవి కుటుంబానిదని, అలాంటి వ్యక్తులు వాల్మీకి మహర్షి లాంటి మహానుభావునీ విగ్రహాన్ని తొలగించేందుకు ఎందుకు ప్రయత్నిస్తారని తెలిపారు. ఇలాంటి ఆరోపణలు చేస్తున్నవారు వాల్మీకి మహర్షి విగ్రహం ఏర్పాటు విషయంపై రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ తో గాని రాష్ట్ర మంత్రి టీజీ భరత్ తో గాని ఏమైనా చర్చించారా అని ప్రశ్నించారు. ఒకవేళ చర్చించి ఉంటే వారు సంపూర్ణ సహకారం అందిస్తారు తప్ప విగ్రహాల తొలగింపు వంటి చర్యలను ప్రోత్సహించరని తెలిపారు. కర్నూల్ నగరంలో ఏ సంఘటన జరిగిన రాష్ట్ర మంత్రి టీజీ భరత్ కు ఆపాదించడం పరిపాటిగా మారిందని, ఇలాంటి చర్యలను మానుకోవాలని సూచించారు. కర్నూల్ నగరం సమగ్రంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో రాష్ట్ర మంత్రి టీజీ భరత్ కు ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని ఈ నేపథ్యంలో ఆయనను రాజకీయంగా ఎదుర్కోలేక ఆయనకు సంబంధం లేని విషయాలను ఆపాదిస్తూ చెత్త రాజకీయాలు చేస్తున్నారని చెప్పారు. రామాయణంను రచించిన వాల్మీకి మహర్షి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్న నేపథ్యంలో రాత్రికి రాత్రి రాతి విగ్రహాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏమి వచ్చిందని ప్రశ్నించారు. రాష్ట్ర మంత్రి టీజీ భరత్ సహకారంతో అక్టోబర్ 7వ తేదీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను కన్నుల పండుగగా నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ను ఆహ్వానిస్తామని స్పష్టం చేశారు.

# విద్యార్థులకు అర్థమయ్యేలా బోధన చేయాలి

**- మెనూ ప్రకారం భోజనం వడ్డించాలి - కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి**

మనగళం, కృష్ణగిరి : విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన భోజనం అందించడంతో పాటు అర్థమయ్యే రీతిలో పాఠాలు చెప్పాలని కలెక్టర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ ను ఆదేశించారు. శనివారం మండల కేంద్రం కృష్ణగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, సచివాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎంతమంది విద్యార్థులు ఉన్నారు? ఈరోజు ఎంత మంది వచ్చారు? అనే వివరాలను కలెక్టర్ హెడ్ మాస్టర్ ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల తల్లి తండ్రులు వలసలు వెళ్తున్న సమయంలో పిల్లలను కూడా వారితో తీసుకొని వెళ్తే మీరు విద్యార్థుల తల్లి తండ్రుల వద్దకు వెళ్ళి పిల్లవాడిని ఆ విధంగా పిల్చుకొని వెళ్తే చదువు దెబ్బతింటుందని, చదువుకుంటే మంచి స్థానంలో ఉంటారు అని అవగాహన కల్పించాలని కలెక్టర్ హెడ్ మాస్టర్ ను ఆదేశించారు. వంట గదిని పరిశీలిస్తూ ఈరోజు ఏ భోజనం చేశారు ? మెనూ ప్రకారమే భోజనం చేస్తున్నారా? అని కలెక్టర్ వంట సిబ్బందిని ఆరా తీశారు. కలెక్టర్ స్వయంగా వండిన అన్నం, స్వీట్ పొంగల్ రుచి చూసి మరింత ఉడికించాలని కలెక్టర్ వంట సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థుల తల్లి తండ్రులతో కలెక్టర్ మాట్లాడుతూ ఇక్కడ ఉపాధ్యాయులు ప్రతిరోజు పాఠశాలకు వస్తున్నారా ? పిల్లలకు ఏ విధంగా పాఠాలు చెబుతున్నారు? ఏమైనా సమస్యలు ఉన్నాయా ? అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠాలు ఏ విధంగా చెబుతున్నారు? అర్థమయ్యే రీతిలో చెబుతున్నారా? బాగా చదువుకొని జీవితంలో మీరు పెట్టుకున్న లక్ష్యాలను చేరుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. సీజనల్ వ్యాధులు రాకుండా ఫాగింగ్ చేయించండి : ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ సోర్స్ మొదలు నుండి టైల్ ఎండ్ వరకు క్లోరినేషన్ పరీక్షలు తప్పకుండా చేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ సచివాలయాన్ని తనిఖీ చేస్తూ సచివాలయం లో ఉన్న సిబ్బంది గురించి అడిగి తెలుసుకున్నారు. సచివాలయం ద్వారా ప్రజలకు ఎలాంటి సేవలు అందిస్తున్నారు అని ఆరా తీశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. ప్రజల నుండి ఎటువంటి ఫిర్యాదులు వస్తున్నాయని కలెక్టర్ పంచాయతీ కార్యదర్శి ని ఆరా తీశారు. నీటి సమస్య ఏమైనా ఉందా? అని అడిగారు. ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ సోర్స్ మొదలు నుండి టైల్ ఎండ్ వరకు క్లోరినేషన్ పరీక్షలు తప్పకుండా చేయాలన్నారు. వాటర్ సోర్స్ వద్ద బ్లీచింగ్ చేయాలని, సీజనల్ వ్యాధులు రాకుండా ఫాగింగ్ ఆపరేషన్ చేయాలని కలెక్టర్ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. రోడ్లు వేసే సమయంలోనే డ్రెయిన్లు కూడా వేసే విధంగా ప్రణాళిక తయారు చేసుకోవాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ను ఆదేశించారు. త్రాగునీటి పైప్ లైన్ చెక్ చేసి, ఒకవేళ ఏమైనా మరమ్మతులు ఉంటే చేయించాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ని



ఆదేశించారు.. ఇంటింటినుండి చెత్త సేకరణ పనులు ఖచ్చితంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పంచాయతీ సెక్రటరీ నీ ఆదేశించారు... ప్రతి ఇంటిలో చెత్తను తడి, పొడి చెత్తలుగా విభజించి పెట్టుకునే విధంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ సర్పంచ్ కి సూచించారు. ఈ క్రాప్ బుకింగ్ ఎంత వరకు చేశారని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి ఐసిడిఎస్ పిడి విజయ, డీఆర్డిఏ పిడి రమణ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, డిపిఓ భాస్కర్, తహసిల్దార్ ప్రకాష్, ఎమ్ఈఓ సునంద, మైఖేల్, హెడ్ మాస్టర్ శేఖర్, సర్పంచ్ వరలక్ష్మి, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ నబీ సాయబ్, జడ్పీటీసీ సుభాషిని, తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

కార్బన్ ఉద్గారాలు– పర్యావరణ ముప్పు

బొగ్గు, పెట్రోలియం ఉత్పత్తులు, సహజ వాయువు లాంటి ఘన, ద్రవ, వాయు శిలాజ ఇంధనాలను విచక్షణారహితంగా ఉపయోగించినపుడు పర్యావరణంలోకి ప్రమాదకర కార్బన్ ఉద్గారాల రూపంలో గ్రీన్‌హౌజ్ వాయువులు వెలువడతాయి. గ్రీన్‌హౌజ్ వాయువుల ఫలితంగా భూతాపం పెరుగుతుంది. గత ఒకటిన్నర శతాబ్దాల్లో వాతావరణ సగటు ఉష్ణోగ్రతలు దాదాపు 2.12 డిగ్రీల ఫారన్‌హీట్ పెరగడం గమనించామని ఐరాస పేర్కొంటున్నది. భూతాపం పెరగడంతో వాతావరణ ప్రతికూల మార్పులు చోటు చేసుకొని ఆహార అభద్రత, కరువులు, వరదలు, అకాలవర్షాలతో పాటు జీవకోటి మనుగడ ప్రశ్నార్థకం అవుతున్నాయి. వాతావరణ ప్రతికూల మార్పులకు హేతువుగా మారిన శిలాజ ఇంధనాల కార్బన్ ఉద్గారాలను తక్షణమే తగ్గించే విధంగా ప్రయత్నాలు ప్రారంభం కావాలని కెనడా పర్యావరణ వేత్త “కెన్ వాలేస్” హెచ్చరిస్తూ, కనీసం ఏడాదికి ఒక రోజు అందరం విధిగా శిలాజ ఇంధనాలను వాడకుండా, శక్తిని ఆదా చేయడం కొనసాగించాలని 2008లో తీర్మానించి ప్రతి ఏట 21 సెప్టెంబర్ రోజున “జీరో ఎమిషన్ డే” లేదా “ఉద్గార రహిత దినం” పాటించాలని పిలుపును ఇచ్చారు. నేడు ప్రపంచవ్యాప్తంగా 3.6 బిలియన్ల ప్రజలు ప్రతికూల వాతావరణ మార్పుల విష వలయంలో చిక్కుకున్నట్లు అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. వాతావరణ మార్పుల విషమ పరిస్థితులు ఇలాగే కొనసాగితే సాలీనా 2.5 లక్షల అమాయక ప్రజలు ఆకలి చావులు, కరువు కాటకాలు, రోగాలు, పోషకాహారలోపాలు లాంటి కారణాలతో ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉన్నట్లు గమనించాలి. నాటి నుంచి ప్రారంభమైన జీరో ఉద్గార దినం వేదికగా శిలాజ ఇంధనాల వాడకాన్ని క్రమంగా తగ్గిస్తూ, పునరుత్పాదక శక్తి వనరులను ఆశ్రయించాల్సి ఉన్నది. నేటికీ మన దైనందిన జీవితంలో 80 శాతం వరకు శిలాజ ఇంధనాలను వాడడం జరుగుతున్నది. శిలాజ ఇంధనాలను వాడినపుడు కార్బన్ ఉద్గారాలు గాలిలో పెరగడం, గాలి కాలుష్యం కావడం, భూతాపం పెరగడం, ఓజోన్ పొర పలుచబడడం, పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం, ఆమ్ల వర్షాలు కురవడం, కాంతి రసాయన పొర ఏర్పడడం, జల కాలుష్యం జరగడం. కరువు కాటకాలు పెరగడం, అకాల వర్షాలు కురవడం, ప్రతికూల వాతావరణ మార్పులు చోటు చేసుకోవడం లాంటి అనర్థాలు జరుగుతున్నాయి. ప్రమాదకర వాతావరణ మార్పులకు కారణం అవుతున్న శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించేందుకు ప్రత్యామ్నాయ తరగని సాంప్రదాయేతర శక్తి వనరులను ఒడిసి పట్టాల్ని ఉన్నది. 21 సెప్టెంబర్ రోజున “జీరో ఎమిషన్ డే” సందర్భంగా మోటార్లు వాహనాలకు బదులుగా పర్యావరణహిత సైక్లింగ్, తమ వాహనాలకు బదులుగా ప్రజా రవాణాను వినియోగించుకొని కార్యాలయాలకు వెళ్లడం, విద్యుత్తు వాడకాన్ని పూర్తిగా తగ్గించడం లేదా ఆదా చేయడం, క్యాండిల్ లైట్ డిన్నర్లు చేయడం,హరిత రక్షణ చేయడం, గృహోపకరణ ఎలక్ట్రానిక్ ఉపకరణాల వాడకానికి సెలవు ఇవ్వడం, విద్యుత్తును ఆదా చేయడం, శిలాజ ఇంధనాల వాడకాన్దికి ఒక రోజు సెలవు ఇవ్వడం, శక్తి వనరుల పట్ల అవగాహన కల్పించడం లాంటి సేవా కార్యక్రమాలు చేయడం ఉత్తమం. శిలాజ ఇంధనాలు వాడడం వల్ల కార్బన్ డై ఆక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, సీసం, పాదరసం, నైట్రోజన్ ఆక్సైడ్‌లు లాంటి ప్రమాదకర వాయువులు పెరుగుతాయి. ఇదే క్రమంలో శిలాజ ఇంధనాలను విచక్షణారహితంగా వాడడం వల్ల రేపటి తరానికి భూమి నివాసయోగ్యతతో కోల్పోతుంది, ప్రజారోగ్యం పడకేస్తుందని గమనించాలి. శక్తిని ఆదా చేయడం అంటే శక్తిని ఉత్పత్తి చేసినట్లుగానే భావించాలి. వ్యక్తులు, పౌర సమాజం, ప్రభుత్వాలు, సంస్థలు సమన్వయంతో కార్బన్ ఉద్గారాలకు మంగళం పాడడం నేటి నుంచే ప్రారంభం కావాలి. చిన్న చిన్న జాగ్రత్తలతో పెద్ద పెద్ద ప్రయోజనాలకు నాంది పలకాలి. కనీసం 2050 నాటికి పర్యావరణ సమతుల్యతను తిరిగి పునర్–ప్రతిష్ట చేయాలి. సౌరశక్తి, పవనశక్తి, అలల శక్తి, జియో–థర్మల్ శక్తి, బయోమాస్, హైడల్ ఎనర్జీ లాంటి సాంప్రదాయేతర తరగని పునరుత్పాదక శక్తి వనరులను విరివిగా వాడుతూ కార్బన్ ఉద్గారాలను తగ్గించాలి. చేతులు కాలక ముందే ఆకులు సిద్ధం చేసుకుందాం. మనం కూర్చున్నా కొమ్మనే మనం నరుక్కోవద్దు. భవిష్యత్తు తరాల మనుగడకు పునాదులు వేయవద్దు. శిలాజ ఇంధనాలను వాడుతూ వాతావరణ ప్రతికూల మార్పులకు ఆజ్యం పోయవద్దు.

## గుమ్మకొండ గ్రామ పాతపాలెం అభయ ఆంజనేయస్వామి కి ఆదివారం అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు

మన గళండోన్ డోన్ మండల పరిధిలోని గుమ్మకొండ గ్రామం కొండలలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి రేపు ఆదివారం అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించబడునని పూజారి ధర్మకర్త కావునశ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే శ్రీరామ జయ రామ జయ జయ రామ భక్తజనులకు విజ్ఞప్తి... దర్శించండి తరించండి... యక్షులు ప్రతినిత్యం స్వామి వారిని పూజిస్తూ ప్రత్యక్షంగా తపమాచరిస్తున్న మహోన్నతమైన, ఎంతో మహిమాన్వితమైన క్షేత్రం.. సంతాన వరదుడు, కోరికలు తీర్చుకొంగు బంగారం, సమస్త రోగ ప్రసమానార్థం, ఆయురారోగ్య ఐశ్వర్య అభివృద్ధి దాత, భూతప్పేతాధికముల నుండి విముక్తి కలిగించే అసాధ్యసాధక, అంజనీపుత్ర పవనసుత నామ, రామభక్త శివ స్వరూప, శ్రీశ్రీశ్రీ బంగారుకొండ పాత పాలెం అభయాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు.. శ్రీ విశ్వ వాసు నామ సంవత్సరం, దక్షణాయనం , వర్ష రుతువు, భాద్రపద మాసం , కృష్ణ పక్షం, ఆదివారం, 21-09-2025, అమావాస్య సందర్భంగా స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు.. డోన్ మండలం గుమ్మకొండ గ్రామం కొండలలో వెలసిన వ్యాసరాయ ప్రతిష్టా మూర్తి శ్రీశ్రీశ్రీ బంగారుకొండ పాతపాలెం అభయాంజనేయ స్వామి వారికి భాద్రపద అమావాస్య సందర్భంగా, 21-09-2025, ఆదివారం, ప్రాతఃకాల పూజలు ఉదయం 5 గంటలకు స్వామివారికి పంచామృతాభిషేకాలు, తమలపా కు తోరణాభిషేకాలు, సింధూర కుంకుమార్చనలు, నైవేద్య సమర్పణ, తీర్థ ప్రసాద వినియోగం జరుగును.. తదుపరి మధ్యాహ్నం 12 గంటలకు స్వామివారికి మహా నైవేద్య సమర్పణ , మహా మంగళహారతి సమర్పణ కార్యక్రమాలు జరుగును. తదుపరి అన్నసంతర్పణ కార్యక్రమం కలదు.. కావున భక్తులందరూ స్వామి వారిని దర్శనం చేసుకుని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ పూజారి కృష్ణమూర్తి, ఆలయ ధర్మకర్త బొమ్మిరెడ్డి దశరథరామిరెడ్డి తెలిపారు.



## స్వచ్ఛ్ ఆంధ్ర- స్వచ్ఛదివాస్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోట్ల








మన గళండోన్ పట్టణంలోని గాంధీచౌక్ వద్ద “గ్రీన్ ఏపి” థెం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రవేశ పెట్టిన “స్వచ్ఛఆంధ్ర–స్వచ్ఛదివాస్” కార్యక్రమంలో భాగంగా గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్” కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అద్భుతమైన ప్రజా సంక్షేమ పథకాలలో ఒకటి, ప్రజలలో పరిశుభ్రత పట్ల అవగాహన పెంచడం, శుభ్రమైన వాతావరణాన్ని సృష్టించడం, రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తు అందించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్య . పరిశుభ్రత ఒక్క ప్రభుత్వ బాధ్యత కాకుండా ప్రతి పౌరుడు తన కర్తవ్యంగా భావించి ముందుకు రావాలి, గృహాల నుంచి వీధుల వరకు ప్రతి స్థలాన్ని పరిశుభ్రంగా ఉంచడం ద్వారా మాత్రమే మన సమాజం ఆరోగ్యవంతమైనదిగా అవుతుంది. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్” వంటి పథకాలు రాష్ట్రంలో పరిశుభ్రతను మాత్రమే కాకుండా పర్యావరణ పరిరక్షణను కూడా లక్ష్యంగా పెట్టుకున్నాం , ముఖ్యంగా “గ్రీన్ ఏపీ” థీమ్ కింద చెట్ల నాటకం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పునర్వినియోగ పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను పచ్చదనంతో నింపాలన్న సంకల్పాన్ని ప్రభుత్వం ముందుకు తీసుకువెళ్తుంది. ప్రతి పౌరుడు గ్రీన్ ఏపీ లో భాగస్వామి కావాలని, ఒక్కొక్కరు ఒక చెట్టు నాటితే భవిష్యత్ తరాలకు శ్వాసకోసం కావలసిన ఆక్సిజన్ సమృద్ధిగా లభిస్తుంది, పచ్చదనం పెంపొందించడమే కాదు, చెట్లను సంరక్షించడం కూడా మన బాధ్యత. అలాగే, పరిశుభ్రతతో పాటు పర్యావరణ సంరక్షణకు కట్టుబడి ఉంటేనే సమాజం ఆరోగ్యవంతంగా, అభివృద్ధి చెందుతుంది కావున మనం అందరం “గ్రీన్ ఏపీ గ్రీన్ ఫ్యూచర్” దిశగా ముందడుగు వేద్దాం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్,ప్రజా ప్రతినిధులు, పోలీస్ అధికారులు, కూటమి నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ హరికిషన్ , ఫణి రాజ్ వెంకట్ నాయనపల్లి శీలం భాస్కర్ నాయుడు, శేషి ఫణిగౌడు, చంద్రుపల్లి లక్ష్మీనారాయణ, విద్యా కమిటీ చైర్మన్ కార్యకర్తలు, మెప్మా సభ్యులు, తదిరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించిన ఎమ్మెల్యే కోట్ల



మన గళండోన్ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్” కార్యక్రమం లో భాగంగా, ఈరోజు శనివారం డోన్ పట్టణంలోని గర్ల్స్ హై స్కూల్ ఆవరణలోచెట్లు నాటే కార్యక్రమం నిర్వహించబడింది. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. ఆహారం వండుతున్న విధానం, శుభ్రత, విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనం యొక్క రుచి మరియు నాణ్యతపై ఎమ్మెల్యే ప్రత్యక్షంగా ఆరా తీశారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. భోజనం నాణ్యతలో ఎలాంటి లోపాలు లేకుండా, విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారం అందించేందుకు అధికారులను, సిబ్బందిని ఎమ్మెల్యే ఆదేశించారు. విద్యార్థుల శ్రేయస్సు కోసం అన్ని విధాలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## దోమల నివారణ చర్యలు






మన గళండోన్ దోమల నివారణ చర్యలలో భాగంగా నీటి కుంటలలో గంబోసియా చేపలను వదలడం జరిగిందని సహాయ మలేరియా అధికారి సత్యనారాయణ పేర్కొన్నారు. అనంతరం ఎర్రగుంట్ల, దొర పల్లె, బావి పల్లె, హుసేనాపురం, గ్రామాలలో సూచించిన నీటి కుంటల్లో గంబోసియా చేపలు వదలడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంబోసియా చేపలు నీటి కుంటలో దోమలు పెట్టిన గుడ్లు, లార్వాలను తినడం వలన దోమల వృద్ధిని అరికట్టి మలేరియా, డెంగీ, చికెన్ గునియా వంటి వ్యాధులను రాకుండా కాపాడుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో డోన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి రాజశేఖర్ రెడ్డి, ఎం పి హెచ్ ఓ వేణుగోపాల్ రెడ్డి, సూపర్వైజర్ వెంకటేశ్వర్లు,హెల్త్ అసిస్టెంట్ మధుసూదన్ రావు, నరసింహులు, ఆనందరావు, అమర్ నాథ్, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వచ్ఛ నంద్యాల లక్ష్యానికి అందరి కృషి అవసరం

**– విస్తృతంగా మొక్కలు నాటాలి – మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్**





మనగళం, నంద్యాల టౌన్ : జిల్లాను స్వచ్ఛ నందాల జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరి కృషి అవసరమని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రం నంద్యాల భీమవరం రోడ్డు డంప్ యార్డ్ లో నిర్వహించిన స్వర్ణాంధ్ర, స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ జి రాజకుమారి, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా, మున్సిపల్ కమిషనర్ శేషన్న, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ మాట్లాడుతూ ప్రజలందరూ స్వచ్ఛ ఆంధ్ర%–%స్వచ్ఛ దివస్ కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అన్ని శాఖల అధికారులు తమ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పట్టణంలో పచ్చదనం తగ్గిపోతోందని ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి, పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. పట్టణ వాసులు చెత్తను రోడ్లపై పారేస్తున్నారని, ఆ విధానం ఆగేందుకు అధికారులు తగిన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించి, వినియోగిస్తే అపరాధ రుసుములు విధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ నంద్యాల కార్యక్రమాన్ని నిరంతరంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతినెలా ఒక ప్రత్యేక థీమ్‌తో స్వచ్ఛతా కార్యక్రమాలు చేపడుతున్నామని, ఈ నెల "గ్రీన్ ఆంధ్రప్రదేశ్" అనే థీమ్‌తో ముందుకు వెళ్తున్నామని వివరించారు. నంద్యాల పట్టణంలో 17 ఎకరాల డంపింగ్ యార్డ్ ఉందని, ఇందులో ముందు భాగంలోని ఆరు ఎకరాలలో 500 మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 19 వేల కుక్కలు, నంద్యాల పట్టణంలో దాదాపు 2000 వీధి కుక్కలు ఉన్నాయని, వీటి వల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు సంతానోత్పత్తిని నియంత్రించేందుకు స్టెరిలైజేషన్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ముఖ్యంగా పట్టణ ప్రజలు ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా జాగ్రత్తలు తీసుకుంటే మాత్రమే స్వచ్ఛ నంద్యాల లక్ష్యాన్ని సాధించవచ్చని కలెక్టర్ పిలుపునిచ్చారు. అంతకుముందు ప్రజలందరిచే స్వచ్ఛంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మంత్రి ఫరూక్‌తో కలిసి పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో సన్మానించారు.


# మొక్కల పెంపకాన్ని విరివిగా చేపట్టాలి

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



మనగళం, నంద్యాల టౌన్ : స్వర్ణాంధ్ర–స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం ద్వారా మొక్కల పెంపకం పెద్ద ఎత్తున చేపట్టి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ ఆవరణంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర %–% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున, ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ సెప్టెంబర్ మాసంలో గ్రీన్ ఏపీ థీమ్ లో భాగంగా జిల్లాలో పచ్చదనం వెల్లి విరిసేలా మొక్కల పెంపకాన్ని విరివిగా చేపట్టాలన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి, గాలి కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రతి ఇంటి వద్ద కనీసం ఒక మొక్కను నాటాలని సూచించారు. మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రజా భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. భవిష్యత్ తరాల వారికి శుభ్రమైన వాతావరణం కల్పించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజలు రోజువారీ దినచర్యలో భాగంగా వారి అవసరాల కోసం ప్లాస్టిక్ కవర్లకు బదులుగా ప్రత్యామ్నాయ జ్యూట్/కాటన్ బ్యాగులు వాడేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం కలెక్టరేట్ లో పచ్చదనం పెంపుదల కోసం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. అందరి చేత స్వర్ణాంధ్ర–స్వచ్ఛఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డీఆర్ఓ రాము నాయక్, ఏఓ సుభాకర్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోడుమూరు నందు నూతన లైబ్రరీని నిర్మించాలి



మన గళం కోడుమూరు: కోడుమూరు పట్టణంలో నూతన లైబ్రరీని నిర్మించాలని కోడుమూరు డెవలప్మెంట్ కమిటీ ఎంపీడీవో ఏసీ రాముడుకు వినతి పత్రం అందజేశారు. కోడుమూరు పట్టణంలోని శిథిలావస్థలో ఉన్న లైబ్రరీ స్థానంలో నూతన లైబ్రరీని నిర్మించాలని కోడుమూరు అభివృద్ధి కమిటీ, ప్రజా సంఘాలు పలుమార్లు అధికారులను నాయకులను కలవడం జరిగింది. దీని ఫలితముగా 34 లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగినది అయితే కేడిసి నూతనంగా లైబ్రరీకి ఆనుకొని ఉన్న ఖాళీ స్థలాన్ని మరికొంత స్థలం కావాలని పలుమార్లు నాయకులను అధికారులను కలవడం జరిగినది. దీనికి సంబంధించిన అధికారులు నాయకులు చొరవ చూపకపోవడం వలన విడుదల అయినటువంటి 34 లక్షల రూపాయలు టెండర్లు వెనక్కి పోవడం జరిగింది. ఇది మన కోడుమూరు పట్టణ ప్రజలకు భావిభారత విద్యార్థిని విద్యార్థులకు దౌర్భాగ్య స్థితి. కావున ఇప్పుడైనా లైబ్రరీని ఆనుకొని ఉన్న ఖాళీ స్థలాన్ని నిర్మించుకోవడానికి ప్రజలు డిమాండ్ చేయాలని ప్రజలను, ప్రజా సంఘాలను కోడుమూరు అభివృద్ధి కమిటీ వారు కోరారు.

# సున్నిపెంట లో "స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు



మనగలం : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పి.వి.ఎన్ మాధవ్ గారు మరియు నంద్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ అభిరుచి మధు గారి ఆదేశాల మేరకు మన భారతదేశ ప్రధానమంత్రి 75వ పుట్టినరోజు పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించే "సేవ పక్వాడ" కార్యక్రమంలో భాగంగా నేడు శ్రీశైలం మండలంలోని సున్నిపెంట గ్రామం నందు శ్రీ రామాలయం పరిసరాలలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీశైలం మండల అధ్యక్షుడు చదువుల శ్రీను,జిల్లా ఉపాధ్యక్షులు మాయలూరి వెంకటేశ్వర్లు, మండ్ల రామకృష్ణ, సాయిరాజ్, బోయ మల్లికార్జున, సోమిశెట్టి మల్లికార్జున, జడ్డా వెంకటేష్, చిత్రాల శివసాయి, ఆనంద్, శివారెడ్డి, గణేష్ మల్లి, రఫీ,వేముల శ్రీను, ఏసుదాసు, జమ్ములయ్య, వెంకటేష్ తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోకనట్ షెడ్డర్‌ను ప్రారంభించిన మంత్రి ఫరూక్





మనగళం, నంద్యాల : నంద్యాల పట్టణంలో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర%–%స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, మున్సిపల్ కమిషనర్ శేషన్నతో కలిసి కోకనట్ షెడ్డర్ యంత్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి, కలెక్టర్ మాట్లాడుతూ పట్టణంలో పరిశుభ్రతను కాపాడేందుకు, పర్యావరణాన్ని రక్షించేందుకు కొత్త పద్ధతులను ప్రవేశపెడుతున్నామని పేర్కొన్నారు. పట్టణంలో వాడిన కొబ్బరి బోండాలను పారిశుద్ధ్య కార్మికుల ద్వారా సేకరించి కోకనట్ షెడ్డర్ ద్వారా వాటిని చిన్న ముక్కలుగా చేసి ఎరువుగా తయారు చేయడం ప్రారంభించామన్నారు. ఈ విధానం ద్వారా చెత్తాచెదారం తగ్గించడమే కాకుండా వ్యవసాయం, ఉద్యానవనాలకు అవసరమైన సేంద్రియ ఎరువును సిద్ధం చేసుకునే అవకాశం కలుగుతుందని వివరించారు. పట్టణంలో ఉత్పత్తి అయ్యే యూజ్డ్ కొబ్బరి బోండాలను ఇంతవరకు చెత్తగా పారేయడం వల్ల డ్రైనేజీలు మూసుకుపోవడం, పరిశుభ్రత సమస్యలు తలెత్తుతున్నాయని, ఇకపై ఈ యంత్రం సహాయంతో వాటిని ఉపయోగకరంగా మలచుకోవచ్చని తెలిపారు.

# సిల్వర్ జూబ్లీ లోగోను ఆవిష్కరించిన కలెక్టర్




మనగళం, నంద్యాల : విద్యార్థులకు ప్రస్తుత తరానికి కావలసిన విలువలు, లక్ష్యసాధనకు ముఖ్య సూచనలను పంచి వాటిని అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ లో గెలివి వెంకటేశ్వర విద్యాలయం సిల్వర్ జూబ్లీ లోగోను కలెక్టర్ ఆవిష్కరించారు. లోగో ఆవిష్కరణ అనంతరం జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ పాఠశాలల్లోని విద్యార్థులకు ప్రస్తుత తరానికి కావలసిన విలువలు, లక్ష్యసాధనకు ముఖ్య సూచనలను పంచి వాటిని అమలు చేయాలని సూచించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న ఎన్నికల పద్ధతిని విశేషంగా అభినందిస్తూ, సమాజానికి కావలసిన మంచి నాయకులను తీర్చిదిద్దడంలో ఇది గొప్ప అడుగు అని తెలిపారు. కలెక్టర్ లోగో రూపకల్పన వెనుక ఉన్న ఆలోచనను తెలుసుకుని, అందులో ప్రతిబింబించిన భావాన్ని మెచ్చుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది చేసిన కృషిని ప్రశంసించారు. పాఠశాల ఎస్పీఎల్, ఏఎస్పీఎల్ చూపిన ధైర్యసాహసాలను ప్రశంసిస్తూ, వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి నాయకత్వ గుణాలను అలవర్చుకోవాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి విద్యార్థులు స్ఫూర్తిదాయక నాయకులుగా మారాలని ప్రోత్సహించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థుల కోసం నిర్వహించిన "రూట్స్ టూ వింగ్స్ " అనే థీమ్‌తో ప్రత్యేక లోగో డిజైన్ పోటీలో ఉత్తమ లోగోను ఆవిష్కరిస్తూ పోటీలో పాల్గొన్నవారిని అభినందిస్తూ, పాఠశాలకు సిల్వర్ జూబిలీ సంవత్సర శుభారంభం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ విజయవంతంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డా. గెలివి సహదేవుడు, గెలివి రామక్రిష్ణ, గెలివి శరత్, పాఠశాల మేనేజ్‌మెంట్ నుండి గెలివి శ్రీకాంత్, వశిష్ఠ, శుభ శ్రీ, ప్రిన్సిపాల్ నోబుల్ మాథ్యూ, కోఆర్డినేటర్లు అమల, మౌనిక, వసంత్ కుమార్, ఉమైజా అఫియా తదితరులు పాల్గొన్నారు.

## అత్యధిక బంగారం నిల్వలున్న దేశాలివే.. భారత్‌కు 8వ ర్యాంక్

మనగలం : బంగారం నిల్వలు ఏ దేశానికైనా ఆర్థిక స్థిరత్వానికి చాలా కీలకం. ఈ కారణంతోనే ప్రతిదేశం ఎప్పటికప్పుడు బంగారాన్ని నిల్వ చేసుకుంటాయి. అయితే, గతంలో కంటే ఇటీవల కొన్నేళ్లలో చాలా దేశాల సెంట్రల్ బ్యాంకులు విపరీతంగా పసిడి నిల్వలను పెంచుకుంటున్నాయి. ముఖ్యంగా ఇటీవల భౌగోళిక రాజకీయ పరిణామాలు, వాణిజ్య సవాళ్లు, ఆర్థిక అనిశ్చితి, యుద్ధ పరిస్థితుల మధ్య అనేక దేశాలు వీలైనంత ఎక్కువ బంగారం నిల్వలకు ఆసక్తిగా ఉన్నాయి. తాజా అత్యధికంగా బంగారు నిలలు ఉన్న ఎనిమిది దేశాల జాబితాను ప్రపంచ స్వర్ణ మండలి(డబ్ల్యూజీసీ) విడుదల చేసింది. ఆ డేటా ప్రకారం భారత్ స్థానం ఎక్కడ ఉందో తెలుసుకుందాం. ఈ జాబితాలో అమెరికా 8,133.5 మెట్రిక్ టన్నులతో అగ్రస్థానంలో ఉంది. ఈ మొత్తం విదేశీ మారక నిల్వలలో దాదాపు 71 శాతాం వాటా కలిగి ఉంది. తర్వాత స్థానంలో జర్మనీ 3,351.5 మెట్రిక్ టన్నులు, విదేశీ మారక నిల్వలలో దాదాపు 70.6 శాతం వాటాతో రెండో స్థానంలో ఉంది. మూడో స్థానంలో ఇటలీ 2,451.8 మెట్రిక్ టన్నులతో మొత్తం విదేశీ మారక నిల్వలలో దాదాపు 67.5 శాతం, 2,437 మెట్రిక్ టన్నులు, విదేశీ మారక నిల్వలలో దాదాపు 68.6 శాతం వాటాతో ఫ్రాన్స్, 2,335.9 మెట్రిక్ టన్నులు, విదేశీ మారక నిల్వలలో దాదాపు 28.1 శాతం వాటాతో రష్యా, 2,279.6 మెట్రిక్ టన్నులు, విదేశీ మారక నిల్వలలో దాదాపు 4.6 శాతం వాటాతో చైనా, 1,040 మెట్రిక్ టన్నులు, విదేశీ మారకపు నిల్వలలో దాదాపు 8 శాతం వాటాతో స్విట్జర్లాండ్, 876.2 మెట్రిక్ టన్నులు, విదేశీ మారక నిల్వలలో దాదాపు 9 శాతం వాటాతో భారత్ టాప్–8 ర్యాంకుల్లో ఉన్నాయి.

# పచ్ఛదనం పెంపునకు కృషి చేయాలి

**– ఇళ్లతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి – జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

మనగళం, కృష్ణగిరి : జిల్లాలో పచ్ఛదనం పెంపునకు కృషి చేయాలని, ప్రతి ఒక్కరూ ఇళ్లతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కృష్ణగిరి మండల కేంద్రంలో నిర్వహించిన "గ్రీన్ ఆంధ్రప్రదేశ్ " థీమ్ ర్యాలీ లో కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటి, అక్కడే ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కర్నూలు జిల్లాలో అటవీ విస్తీర్ణం 7 శాతం మాత్రమే ఉందని, 50 శాతం వరకు పెంచేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ముఖ్యంగా ఈ సంవత్సరం ప్లాంటేషన్ డ్రైవ్ కింద 5 వేల మొక్కలు నాటడం జరిగిందన్నారు.. ఇంకా అదనంగా 5 వేల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. డయేరియా,మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ తమ ఇంటితో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. హ్యాండ్ వాష్ చాలా ముఖ్యమని, వంట చేసే ప్రదేశం శుభ్రంగా ఉంచుకోవాలని, అదే విధంగా పిల్లలకి మంచి అలవాట్లు నేర్పించాలన్నారు.

ప్రతి ఒక్కరు ఇళ్లల్లో ఉండే చెత్తను తడి చెత్తగా పొడి చెత్తగా వేరుచేసి పెట్టాలన్నారు. అదే విధంగా ఈ జిల్లాలో వలసల సమస్య ఎక్కువగా ఉందన్నారు. గుంటూరు, బెంగళూరు, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్తున్న వలసదారులు తమ పిల్లలను తీసుకెళ్లడం ఏ మాత్రం మంచిదికాదన్నారు. పిల్లలు చదువుకుంటేనే బాగుపడుతారని, విద్యాబుద్ధులు నేర్పించాలని సూచించారు. ఆడపిల్లలో చాలామందికి రక్తహీనత ఉంటుందని, కాబట్టి స్కూల్స్ లో టీచర్స్ చెప్పిన విధంగా ఆహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. అంగన్వాడీ కేంద్రం, పాఠశాలకు కాంపౌండ్ వాల్ నిర్మాణం, రోడ్ల మరమ్మతులు చేయించాలని, కటారికొండలో బీసీ హాస్టల్ ఏర్పాటు తదితర సమస్యలను తన దృష్టికి తీసుకొని వచ్చారని, వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమం అనంతరం క్లాప్ మిత్రలను కలెక్టర్ సన్మానించారు. అదే విధంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాల్లో భాగంగా నలుగురు చిన్నారులకు అన్న ప్రాసన చేశారు.





కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి, ఐసిడిఎస్ పీడీ విజయ, డీఆర్డిఏ పీడీ రమణా రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, డీపీఓ భాస్కర్, తహసీల్దార్ ప్రకాష్, సర్పంచ్ వరలక్ష్మి, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ నబీ సాయబ్, జడ్పీటీసీ సుహాసిని, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ ఫంక్షన్ హాల్ నందు రాయలసీమ పాల్గొన్న ఎమ్మెల్యే కోట్ల





మన గళండోన్ పట్టణంలోని లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో జరిగిన రాయలసీమ దైవ సేవకుల సదస్సు కార్యక్రమంలో గౌరవనీయ డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సదస్సులో పాల్గొన్న దైవ సేవకులు, సామాజిక సేవకులు, మతపెద్దలతో ఎమ్మెల్యే స్నేహపూర్వకంగా మాట్లాడి వారి అభిప్రాయాలను విన్నారు. రాయలసీమ ప్రాంత ఆధ్యాత్మిక అభివృద్ధి, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ, సేవా కార్యక్రమాల ప్రాధాన్యతపై ఆయన ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, దైవ సేవకులు సమాజంలో నైతిక విలువలు, సేవా తత్వం, ఆధ్యాత్మికతను వ్యాప్తి చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. యువతలో మంచి ఆలోచనలు, సమాజ సేవ పట్ల ఆసక్తి పెంచడంలో ఇలాంటి సదస్సులు ఎంతో ప్రేరణాత్మకమని ఆయన అన్నారు.


# సామాజిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమము

మన గళం కోడుమూరు : కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని కోడుమూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆస్పత్రి ఆవరణంలో రకాల పండ్ల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ అన్ని రకాల మొక్కలు కొబ్బరి ,జామ, దానిమ్మ , నిమ్మ పూల మొక్కలు నాటామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మన ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉదయం నుంచి మొక్కలు నాటామని తెలిపారు. వీటి వలన తర్వాత తరాలకు రోగులకు హాస్పటల్ సిబ్బందికి ఈ మొక్కల ఫలాలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.




# కోడుమూరు పిఎస్ లో సీజ్ చేసిన బైక్ కేసులో కానిస్టేబుల్ పై సస్పెన్షన్ వేటు






మన గళం కోడుమూరు : కర్నూలు జిల్లా కోడుమూరు పోలీస్ స్టేషన్ లో సీజ్ చేసిన బైక్ లు విక్రయించిన కేసులో కానిస్టేబుల్ జగదీష్ సస్పెన్షన్ కు గురయ్యారు. ప్రజలకు న్యాయం చేయవలసిన పోలీసులే దొంగలు అయితే ప్రజలకు రక్షణ ఎవరు కోడుమూరు టౌన్ పోలీసుల నిర్వాకం పలు కేసుల్లో సీజ్ చేసిన బైక్ లను విక్రయించిన కానిస్టేబుల్ జగదీష్ గతంలో ఆదోని లో డ్యూటీ చేసే సమయంలో ఇతనిపై పలు ఆరోపణలు ఉన్నాయి. కొందరు మధ్యవర్తులను ఏర్పాటు చేసుకుని వారే సీజ్ చేసిన బైక్ యజమానులుగా అధికారులను నమ్మించి వాటిని విక్రయించేవాడు. గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్న తతంగాన్ని బైక్ యజమానులు ఒరిజినల్ ఆర్సీ లతో రావడంతో కానిస్టేబుల్ బాగోతం బయటపడింది. దింతో విషయాన్ని గోప్యంగా విచారణ చేపట్టిన అధికారులు. కోడుమూరు కు చెందిన వ్యక్తుల నుంచి 5 బైక్ లను అధికారులు రికవరీ చేశారు. గతంలో కోడుమూరు పోలీసు స్టేషన్లో పని చేసిన హెడ్ కానిస్టేబుల్ ఖాదర్ వలి సీజ్ చేసిన స్కూటీని విక్రయించినట్టు ఆరోపణలు ఉన్నాయి.

# మద్దిలేటి స్వామి శరన్నవ రాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యే ను ఆహ్వానించిన ఆలయ ఈవో



మన గళంబేతంచర్ల మండలంలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో ఉన్న ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రం శ్రీఘణ మద్దిలేటి లక్ష్మీనరసింహ స్వామివారి దేవస్థానంలో వెలసిన శ్రీ మహాలక్ష్మి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలకు ఈ రోజు డోన్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ని ఆహ్వానించారు. ఈ ఆహ్వానాన్ని ఆలయ ఈఓ శ్రీ రామాంజనేయులు మరియు ఆలయ సిబ్బంది ప్రత్యేకంగా ఎమ్మెల్యే కి అందజేశారు. ఈ సందర్భంగా వారు శరన్నవరాత్రి ఉత్సవాల ప్రత్యేకతలు, జరగనున్న కార్యక్రమాల వివరాలను ఎమ్మెల్యే కి తెలియజేసి, ప్రజలందరికీ ఈ ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని చెప్పారు.

# గోసంరక్షణతో సకల సంపదలు



మనగళం, పాణ్యం : గో సంరక్షణతో సకల సంపదలు సమకూరుతాయని, భారతీయ సంస్కృతిలో గోవుకు అత్యంత ఉన్నతమైన స్థానం కల్పించబడినదని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో పాణ్యం మండలం తొగడ్చేడు గ్రామంలోని శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక కార్యక్రమాల ముగిశాయి. ఈ సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. మూడు రోజులపాటు ప్రముఖ సంస్కృత పండితులు, వ్యాఖ్యాత, ధర్మ ప్రచారకులు డాక్టర్ దీవి హయగ్రీవాచార్యులు చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో పాణ్యం మండలం, తొగడ్చేడు గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం నందు జరుగుతున్న ధార్మిక కార్యక్రమాలలో భాగంగా వారు భాగవతంపై ప్రవచించారు. భాగవతంలోని అనేక ఘట్టాలను భక్తులకు కళ్ళకు కట్టినట్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , కాచిరెడ్డి రామకృష్ణారెడ్డి, భజన గురువు వై. పి. బాలనాగిరెడ్డి, యారాశి రవీంద్రారెడ్డి, కాశిరెడ్డి రామాంజనేయ రెడ్డి, అర్చకులు అనంతరామయ్య, బాలసుబ్బారెడ్డి భజన బృందం, సి. తులసమ్మ, సి. విజయమ్మ, మంగలి లక్ష్మీదేవి, కె విజయమ్మ, ఇ. దేవమ్మతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# రూ. 18 వేల వరకు ధరలు తగ్గించిన సుజుకి మోటార్‌సైకిల్

మన గళం : ప్రముఖ టూ–వీలర్ కంపెనీ సుజుకి మోటార్ సైకిల్ ఇండియా శుక్రవారం జీఎస్టీ సంస్కరణలో భాగంగా ధరలను తగ్గించినట్టు ప్రకటించింది. తన అన్ని మోడళ్లపై గరిష్ఠంగా రూ. 18,024 వరకు తగ్గించినట్టు తెలిపింది. జీఎస్టీ రేట్ల తగ్గింపు ప్రయోజనాలను పూర్తిగా అందిస్తామని కంపెనీ అధికారిక ప్రకటన విడుదల చేసింది. సవరించిన ధరలు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి వస్తాయని పేర్కొంది. ద్విచక్ర వాహనాలతో పాటు, విడిభాగాలు, ఇతర పరికరాలపై తగ్గిన జీఎస్టీతో నిర్వహణ ఖర్చులు తగ్గుతాయి. ఇది పరిశ్రమలో డిమాండ్ పెరుగుదలకు వీలు కల్పిస్తుందని కంపెనీ వైస్–ప్రెసిడెంట్, సేల్స్ అండ్ మార్కెటింగ్ దీపక్ ముత్రేజా అన్నారు. పండుగ సీజన్ సమయంలో ధరల తగ్గింపు వల్ల కస్టమర్ల సెంటిమెంట్ మరింత పెరుగుతుందని, అందుకే తమ పోర్ట్‌ఫోలియోలోని వాహనాలు ఆకర్షణీయంగా మారుతాయి, మొత్తంగా టూవీలర్ వాహన మార్కెట్లో గిరాకీకి ప్రోత్సాహం లభిస్తుందని భావిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

# రైతు పక్షపాతి...సీఎం చంద్రబాబు

- ఉల్లి రైతులకు ఆర్థిక సాయం ప్రకటించడం అభినందనీయం
- టీడీపీ కర్నూలు పార్లమెంట్ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి



మనగళం, కర్నూలు సిటీ : సీఎం చంద్రబాబు నాయుడు ఉల్లి రైతులకు హెక్టార్ కు రూ. 50వేలు ఆర్థిక సాయం ప్రకటించి... రైతు పక్షపాతి అని మరోమారు నిరూపించుకున్నారని టీడీపీ కర్నూలు పార్లమెంట్ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం టీడీపీ కేంద్రకార్యాలయం మంగళగిరిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఉల్లి రైతులకు ఆర్థిక సాయం ప్రకటించిన సీఎం చంద్రబాబుకు కర్నూలు జిల్లా ఉల్లి రైతుల తరుపున తిక్కారెడ్డి తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో ఉల్లిరైతులకు చేయాల్సినంత ద్రోహం చేసి... ప్రస్తుతం వైసీపీ నాయకులు కపట ప్రేమ చూపుతున్నారని ఎద్దేవా చేశారు. ఉల్లి రైతులపై ప్రేమ ఒలకబోస్తు స్వార్థ ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వంపై వైసీపీ నాయకులు విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కూటమి సర్కార్ ఉల్లిరైతులకు క్వింటాంకు రూ. 1,200లు మద్దతు ధర ప్రకటించిందని, ఆ ప్రకారం మార్క్ఫెడ్ ద్వారా ఉల్లిని కొనుగోలు చేసి ఉల్లిరైతులకు న్యాయం చేకూర్చగా వైసీపీ నాయకులు జీర్ణించుకొలేక కొంతమంది మద్దతుదారులతో ధర్నాలు చేయడం, ప్రభుత్వానికి చడ్డపేరు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. కొంతమందిని ఫేక్ ఆత్మహత్యలకు కూడా ఉసిగొలిపారని ఆరోపించారు.అసలైన రైతులు మాత్రం తమకు ప్రభుత్వం న్యాయం చేకూర్చిందని సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ప్రతి హమీని నిలబెట్టుకుందని, రాష్ట్రంలో ఉల్లిదరల పతనంతో ఇబ్బందులు పడుతున్న ఉల్లి రైతన్నలకు హెక్టారుకు రూ. 50,000 ఆర్థిక సాయం అందజేయాలని సీఎం నిర్ణయించారన్నారు. రైతును అడ్డంపెట్టుకుని కుట్రలు పన్నుతున్న వైసీపీ నాయకులకు తగదని, ఇప్పటికైనా నిజాయతీగా రాజకీయం చేయాలని సూచించారు.

# ఉల్లి రైతులకు కూటమి సర్కార్ అండ



- శుభవార్త చెప్పిన సీఎం చంద్రబాబు
- హెక్టారుకు రూ. 50 వేలు ఆర్థిక సాయం
- కూటమి సర్కార్ రైతు ప్రభుత్వం
- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

మనగళం, నంద్యాల టౌన్ : ఉల్లి రైతులకు కూటమి సర్కార్ అండగా నిలిచిందని, వారిని ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు శుభవార్త చెప్పారని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి పేర్కొన్నారు. ఉల్లి పండించి నష్టపోయిన రైతులకు హెక్టారుకు రూ. 50 వేలు ఆర్థిక సాయం అందజేస్తామని సీఎం ప్రకటించి కూటమి సర్కార్ రైతు ప్రభుత్వమని మరోమారు నిరూపించారని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో ఉల్లి ధరలు పతనంతో ఇబ్బందులు పడుతున్న రైతులకు సీఎం చంద్రబాబు అండగా నిలిచి ఆర్థిక సాయం అందజేస్తున్నారన్నారు. ఈ నిర్ణయం వలను ప్రభుత్వంపై రూ. 100 కోట్లకు పైగా భారం పడినా, రైతుల సంక్షేమం కోసం వెనుకడుగు వేయకూడదని సీఎం స్పష్టం చేశారని నంద్యాల ఎంపీ తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్లో కర్నూలు జిల్లా లో 45. 278 ఎకరాల్లో ఉల్లి పంట సాగు చేశారని, ఈ ఆర్థిక సాయం ద్వారా 24,218 మంది రైతులు లబ్దిపొందుతారన్నారు. ఎన్నికల ముందు ఏడాదికి రూ.20 వేల పెట్టుబడి సాయంగా ఇస్తామని చెప్పిన విధంగానే మొదటి విడతలో రూ.7 వేలు జమ చేయడం జరిగిందని, ఇందుకు రూ.3,700 కోట్లు ప్రభుత్వం రైతులకు ఖర్చు చేసిందన్నారు. మామిడి పంటకు కిలోకు రూ.4 చొప్పున రూ.260 కోట్లు ప్రభుత్వం జమ చేసిందన్నారు. పొగాకు రైతుల నుంచి ప్రభుత్వమే 20 మిలియన్ కేజీలు కొనుగోలు చేసిందని, ఇందుకు రూ.273 కోట్లు ఖర్చు అయిందని గుర్తు చేశారు. కోకో గింజలకు కిలోకు రూ.50లు చెల్లించిందని, దీనికోసం రూ. 50 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. కాఫీ సాగు చేస్తున్న గిరిజన రైతులకు బెర్రీ బోరర్ వ్యాప్తిని అరికట్టేందుకు కేజీ కాఫీ కి రూ. 50లు నష్టపరిహారం, ఎడాదికి రూ.5,000 ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఈ 15 నెలల్లో రైతులకు 90 శాతం డ్రిప్ అందించే పథకాన్ని పునరుద్ధరించిందని, భూసార పరీక్షలు ప్రారంభమై మ్యాట్రిషన్ను రైతులకు అందిస్తోందన్నారు. దాన్యం కోనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతులకు డబ్బులు జమ చేస్తోందని, గత వైసీపీ ప్రభుత్వం పెట్టిన రూ.1,670 కోట్ల బకాయిలను కూడా సీఎం చంద్రబాబు ప్రభుత్వం చెల్లించిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. యంత్ర పరికరాలను సబ్సిడీతో అందిస్తూ రైతులను అభివృద్ధి పథంలో నడిపినస్తుందని, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ఇన్ ఫుట్ సబ్సిడీ అందిస్తూ అండగా కూటమి ప్రభుత్వం నిలబడిందన్నారు. ఉల్లి రైతుల పట్ల మాజీ సీఎం జగన్ రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహారించారని, వైసీపీ పాలనలో ఉల్లి ధరలు ఒక్కసారిగా కిలోకు రూ.1- 4 వరకూ పడిపోయి రైతులు రోడ్డెక్కిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. క్వింటా ఉల్లి ధర రూ.517 కు పడిపోయిందని, రైతులకు కూలీ ఖర్చులకు కూడా గిట్టుబాటు కాని దుస్థితిలోకి జగన్ రెడ్డి ప్రభుత్వం నెట్టేసిందని విమర్శించారు. రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తానంటు బీరాలు పలికి, ఏమి చెయ్యలేక మాజీ సీఎం జగన్ రెడ్డి మడం తిప్పారని ఎద్దేవా చేశారు. మహారాష్ట్రలో ఉల్లి వేలం ఆపాలని రైతులు హెచ్చరిస్తే కూడా... జగన్ రెడ్డి కనీస మద్దతు ధర చెప్పకుండా ప్యాలెస్లో విలాసాల్లో మునిగిపోయాడే తప్ప రైతు గోడు పట్టించుకోలేదన్నారు. 2018లో ఉల్లి ధరలు పతనం అయినప్పుడు 7,723 మంది రైతుల నుండి 2.77 లక్షల క్వింటాళ్ల ఉల్లిని కొనుగోలు చేసి రూ.7 కోట్లు చెల్లించి అండగా నిలిచింది టీడీపీ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. 2018లో 9,740 మంది రైతుల నుండి 3. 48 లక్షల క్వింటాలి కొనుగోలు చేసి రూ.6.45 కోట్లు రైతులకు అందించి ఆదుకుంది చంద్రబాబు ప్రభుత్వమేనని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి గుర్తు చేశారు. అయితే జగన్ రెడ్డి పాలనలో 2020లో ఉల్లి ధరలు పడిపోయినప్పుడు క్వింటాకు కేవలం రూ.770 మద్దతు ధర ప్రకటించి, ఒక్క రైతు దగ్గర సరైన విధంగా కొనుగోలు చేయకుండా పక్కన పడేశారని, కేవలం 250 మంది రైతుల నుండి రూ.75 లక్షలతో కొంత ఉల్లిని కొనుగోలు చేసి రైతులను పూర్తిగా నిరాశపరిచాడని విమర్శించారు. ఇప్పుడేమో రైతులపై ప్రేమ ఒకలబోస్తున్నారని ధ్వజమెత్తారు. కూటమి సర్కార్ రైతు ప్రభుత్వమని, అన్నదాతకు భరోసా కల్పిస్తోందని, రైతుల సమస్యల పరిష్కారం, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్పష్టం చేశారు.

# ఉల్లి రైతును మోసగిస్తున్న కూటమి ప్రభుత్వం

- మద్దతు ధర ఎగ్గొట్టేందుకే .... కూటమి కుట్ర - వైసీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి ధ్వజం



మనగళం, కర్నూలు సిటీ : సీఎం చంద్రబాబు మరోమారు తన నిజస్వరూపాన్ని బయట పెట్టారని, ఉల్లి రైతును మోసగించేందుకు కుట్రలు పన్నుతున్నారని వైసీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి విమర్శించారు. ఉల్లి రైతుకు మద్దతు ధర ఎగ్గొట్టేందుకు.... ఇదో పెద్ద కూటమి కుట్ర అని శనివారం ఓ ప్రకటనలో ధ్వజమెత్తారు. హెక్టార్ కు రూ. 50 వేలు ఇస్తున్నామని, విపత్తు ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయంటూ ఉల్లి రైతులను మోసం చేస్తున్నారు. ఉల్లిని పంటను కొనుకొకుండా మోసగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సాయం ఓ మోసమని, ఈ లెక్కన ఎకరానికి రూ. 20 వేలు ఇస్తామని చెప్పకనే చెప్పారని నిలదీశారు. వాస్తవానికి ఉల్లి సాగుకు ఎకరానికి 1.50 లక్ష ఖర్చు వస్తుందని, కూటమి ప్రభుత్వం ఇచ్చే హెక్టార్ కు 50 వేలు ఏ మాత్రం సరిపోదని, ఈ ప్రకటన ఉల్లి రైతులను మోసగించడం కాదా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 50 వేలు, 1,200 రూపాయలు గిట్టుబాటు ధర ఏ మాత్రం సరిపోదన్నారు. ప్రభుత్వ భూములను అప్పనంగా అనుకూలమైన సంస్థలకు కేవలం 90పైలకు కట్టబేట్టేందుకు వెనుకాడరని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు మాత్రం కూటమి పెద్దలకు మనుసు రాదని విమర్శించారు. రైతులను అదుకుంటున్నామంటూ మోసం చేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. మామిడి, పొగాకు, మిర్చి పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రశ్నిస్తేనే కూటమి ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తుందని గుర్తు చేశారు. ఉల్లి రైతులు నష్టాలలో కూరుకపోయి ఆత్మహత్యాయత్నం చేసుకుంటే విచిత్రంగా కేసులు నమోదు చేస్తున్నారని, ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. ఉల్లి రైతుకు న్యాయం జరిగే వరకు పోరాడుతామన్నారు. ఇలాగే వ్యవహరిస్తే... కూటమి పెద్దలు రైతు వ్యతిరేకతను చవిచూడాల్సి వస్తుందని ఈ సందర్భంగా ఎస్వీ మోహన్ రెడ్డి హెచ్చరించారు.

# ఉల్లి రైతులకు ఊరట కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం

మనగళం, కర్నూలు కలెక్టరేట్ : కర్నూలు జిల్లా ఉల్లి రైతులకు ఊరట కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, జిల్లా లోని ఉల్లి రైతులకు హెక్టారు కు రూ. 50 వేల చొప్పున నేరుగా రైతుల బ్యాంక్ అకౌంట్లలో రాష్ట్ర ప్రభుత్వం జమ చేస్తుందని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నుండి రూ.1,200 లు మద్దతు ధర అమలు లో ఉండదని, రైతులు కళ్ళాల్లో, లోకల్ ట్రేడర్స్ దగ్గర, ఇతర మార్కెట్లలో, తమ ఉల్లి పంటకు ఎక్కడ మంచి ధర వస్తే అక్కడ అమ్ముకోవచ్చని జాయింట్ కలెక్టర్ తెలిపారు. మార్కెట్ యార్డ్ లో అమ్ముడుపోని ఉల్లిని రైతులు తీసుకువెళ్లి ఎక్కడైనా అమ్ముకోవచ్చని జాయింట్ కలెక్టర్ తెలిపారు. భారీ వర్షాలు, వరదలు వస్తే విపత్తు సాయంగా హెక్టార్ కు రూ.25 వేలు మాత్రమే మంజూరు చేయడం జరిగేదని, అయితే ప్రస్తుతం ఉల్లి రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో సీఎం చంద్రబాబు రెట్టింపు మొత్తంతో హెక్టార్ కు రూ. 50 వేల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారన్నారు. సోమవారం నుండి మార్కెట్ యార్డ్ లో ఉల్లి క్రయవిక్రయాలు ట్రేడర్స్ ద్వారా జరుగుతాయని, పీడీపీఎస్ సిస్టం అమలులో ఉండదని, అలాగే మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు ఉండదని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఆదివారం కర్నూలు మార్కెట్ యార్డ్ కు సెలవు ప్రకటించడం జరిగిందని, రైతులు ఈ విషయాన్ని గమనించి, మార్కెట్ యార్డ్ కు ఉల్లి తీసుకురావద్దని జాయింట్ కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# సెబీ క్లీన్‌చిట్‌తో రూ. 69 వేల కోట్లు పెరిగిన అదానీ గ్రూప్ మార్కెట్ విలువ




మనగళం, అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ అదానీ గ్రూప్‌పై చేసిన ఆరోపణలు నిరాధారమని తాజాగా భారతీయ స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ ప్రకటనతో శుక్రవారం ఒక్కరోజే అదానీ గ్రూప్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 69,000 కోట్లకు పైగా పెరిగింది. అదానీ గ్రూప్‌పై ఆరోపణలను సెబీ క్లియర్ చేయడంతో ఇన్వెస్టర్లలో సెంటిమెంట్ పుంజుకుంది. అత్యధికంగా లాభాలను చూసిన కంపెనీల్లో అదానీ పవర్ షేర్ 12.40 శాతం పెరగ్గా, అదానీ టోటల్ గ్యాస్ 7.35 శాతం, అదానీ గ్రీన్ ఎనర్జీ 5.33 శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 5.04 శాతం రాణించాయి. అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ 4.70 శాతం పెరిగాయి. మిగిలిన వాటిలో సంఘి ఇండస్ట్రీస్, ఏసీసీ లాంటి కంపెనీలు కూడా మెరుగైన ర్యాలీని చూశాయి. కాగా, 2023 జనవరిలో అదానీ గ్రూప్ ఇన్‌సైడర్ ట్రేడింగ్, మార్కెట్ అవకతవకలు, పబ్లిక్ షేర్‌హోల్డింగ్ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడిందని హిండెన్‌బర్గ్ రీసెర్చ్ సంస్థ సంచలన ఆరోపణలు చేసింది. అదానీ గ్రూప్‌లో పలు కంపెనీల నుంచి నిధులను ఆడికార్ప్, మైల్‌స్టోన్ ట్రేడ్‌లింక్స్, రేవర్‌ఇన్‌ఫ్రా ద్వారా లిస్టెడ్ కంపెనీలైన అదానీ పవర్, అదానీ ఎంటర్‌ప్రైజెస్‌లోకి మళ్లించారని కూడా ఆరోపించింది. అయితే, దీనిపై గతంలో సుప్రీంకోర్టు కూడా అలాంటి ఉల్లంఘనలు జరగలేదని చెప్పడం, తాజాగా సెబీ దర్యాప్తులో అవకతవకలు జరగలేదని తేలడంతో అదానీ గ్రూప్‌నకు భారీ ఉపశమనం లభించింది.

# మళ్లీ జాబ్‌లో చేరండి..
# మహిళా నిపుణులకు ఐటీ కంపెనీల ఆఫర్లు




మనగళం, మళ్లీ ఉద్యోగానికి రావాలనుకుంటున్న మహిళా నిపుణుల కోసం 'రీస్టార్ట్ విత్ ఇన్ఫోసిస్' పేరిట ప్రత్యేక నియామక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ప్రముఖ ఐటీ కంపెనీ అయిన ఇన్ఫోసిస్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ నియామకాలకు అర్హత సాధించాలంటే, మహిళా అభ్యర్థులకు కనీసం రెండు సంవత్సరాల పని అనుభవం కలిగి ఉండాలి. కనీసం 6 నెలల పాటు విరామంలో ఉండాలని కంపెనీ రూల్ పెట్టింది. జావా, .నెట్, ఎస్ఏపీ, ఒరాకిల్, సేల్స్‌ఫోర్స్, పెగాసస్, రియాక్ట్, పైథాన్, యాంగ్యులర్, ఇన్ఫర్మేటికా, సెలానియం టెస్టింగ్‌లలో డెవలపర్, టెక్ లీడ్, మేనేజర్ స్థానాలకు మహిళా ఉద్యోగులను ఆహ్వానిస్తుంది. పెళ్లయిన తర్వాత పిల్లలు, కుటుంబ బాధ్యలతో చాలా మంది మహిళలు జాబ్ కి బ్రేక్ వేస్తుంటారు. తర్వాత వారు ఒక్కసారిగా మళ్లీ జాబ్ లో జాయిన్ అవ్వాలనుకున్న జాబ్ దొరకక చాలా ఇబ్బందులు పడతారు. వారి కోసేమే ఇన్ఫోసిస్ మంచి ఆఫర్ ప్రకటించింది. 'రీస్టార్ట్ విత్ ఇన్ఫోసిస్' పేరుతో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తోంది. తమ ఉద్యోగుల్లో మహిళల సంఖ్యను పెంచడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకుంది. 2030కు మొత్తం ఉద్యోగుల్లో 45% మంది మహిళలు ఉండాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం ఇన్ఫోసిస్‌లో దాదాపు 3,23,000 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఇందులో మహిళల వాటా 39 శాతంగా ఉంది. విజయవంతమైన రిఫరల్స్ ఇచ్చిన తమ ఉద్యోగులకు రూ.50,000 వరకు ప్రోత్సాహకాలను సంస్థ అందిస్తోంది. ఫిబ్రవరిలో మహిళలను తీసుకునేందుకు 'రీఇగ్నైట్ 2025' కార్యక్రమాన్ని టాటా టెక్నాలజీస్ ఏర్పాటు చేసింది. 'రిటర్న్‌షిప్' పేరుతో హెచ్‌సీఎల్ టెక్ ఓ పోగ్రాంను ప్రారంభించింది. యాక్సెంచర్ ఇండియా 'కెరీర్ రీబూట్', విప్రో'బిగిన్ ఎగైన్' కార్యక్రమాలు కూడా ఇదే కోవలోకి వస్తాయని ఐటీ నిపుణులు వెల్లడించారు.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310